teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 92 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 25 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## నేడు రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం



హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2024 -25 ను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశ పెట్టింది. రూ. 2,01,178 కోట్ల రెవిన్యూ వ్యయం, రూ. 29,669 కోట్ల మూలధన వ్యయంగా బడ్జెట్ ను ప్రతిపాదించారు. కేంద్ర బడ్జెట్ తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నట్టుగా అప్పట్లోనే ప్రభుత్వం తెలిపింది. గురువారం పూర్తిస్థాయి బడ్జెట్ ను రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టనుంది.




## రాబోవు 3రోజులు తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు

### వెల్లడి చేసిన వాతావరణ శాఖ అధికారులు

గత నాలుగైదు రోజుల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అంతేకాక రానున్న మూడు రోజులు తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు వల్ల తెలంగాణ, ఏపీలో జూన్ నెల ప్రారంభం నుంచే వర్షాలు మొదలయ్యాయి.

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ క్రమంలో మరో మూడ్రోజుల పాటు ఇటు తెలంగాణ, అటు ఏపీలో భారీ వర్షాలు

మిగతా 2 లో




# ఆదాయం పెరిగినా అభివృద్ధి శూన్యం

### బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు

కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు.

న్యూ ఢిల్లీ, జులై 24 (తీన్మార్ న్యూస్): ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బ్జడెట్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప

మిగతా 2 లో

# రెండో విడత రుణమాఫీ విడుదలకు సిద్ధమవుతున్న సర్కార్

### ఈ నెలాఖరులోకా రూ. 1.50లక్షల మాఫీకి కసరత్తు

### వెబ్‌సైట్లో పెట్టనున్న అర్హులైన రైతుల వివరాలు




కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కొటిగా నెరవేరుస్తోంది. ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన విధంగానే కసరత్తు చేస్తోంది. మొదటి విడత విడుదల చేసిన సర్కార్ ఇప్పుడు రెండో విడత జాబిత విడుదలకు సిద్ధమైంది.

తెలంగాణ బ్యూరో, జులై 24 (తీన్మార్ న్యూస్): జులై 18న రూ. లక్షల వరకు రుణమాఫీ చేసిన సర్కార్ ఈ నెలాఖరులోకా రూ. 1.50లక్షల రుణాలు ఉన్న రైతులు ఖాతాల్లోకి వడ్డీతో సహా జమ చేయనుంది. ఆగస్టు 15వ తేదీలోగా రూ. 2లక్షల రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లోకి డబ్బులను జమ చేయనుంది. అటు

మిగతా 2 లో




## అసెంబ్లీ సమావేశాల పొడిగింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఆగస్ట్ 2 వరకు సమావేశాలు పొడిగింపు

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ సమావేశాల పొడిగింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశాలను ఆగస్ట్ 2వ తేదీ వరకు పొడిగించింది. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల విమర్శలు, ఆరోపణలతో సభ హోరెత్తిపోతుంది. ఈ నేపథ్యంలోనే

మిగతా 2 లో

## బీజేపీ ఎంపీలు డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలంటూ విమర్శలు

### నిజాలు చెబితే ఉలిక్కిపడుతున్నారని పొన్నం నిలదీత

### అసెంబ్లీ సాక్షిగా బీజేపీ నేతలపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం



హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ నేతలపై అసెంబ్లీ సాక్షిగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు డీఎన్ఏ టెస్టు చేయించుకోవాలని విమర్శించారు. బీజేపీ వాళ్లకు పౌరుషం లేదా బానిసలుగా ఉన్నారా అని పొన్నం

మిగతా 2 లో

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి

### తెలంగాణకు అన్యాయం అనే అంశంపై అసెంబ్లీలో తీర్మాణం

### కేంద్రం వైఖరిని నిరసిస్తూ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

### నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించనున్నట్లు సీఎం ప్రకటన

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన సుదీర్ఘ ప్రసంగంలో కనీసం తెలంగాణ ఊసెత్తలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ పట్ల కేంద్రం వైఖరిని నిరసిస్తూ బుధవారం అసెంబ్లీలో తీర్మానం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం అనే అంశంపై పెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

మిగతా 2 లో





## కేంద్ర బడ్జెట్‌లో వివక్షత ఆరోపణలను ఖండించిన కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ, జులై 24 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలపై వివక్ష చూపుతున్నారనే ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. బుధవారం రాజ్యసభలో జీరో అవర్‌లో ప్రతిపక్షాల ఆరోపణలపై ఆమె స్పందిస్తూ, ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదనే అభిప్రాయాన్ని ప్రజలకు

మిగతా 2 లో



## నేడు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్

### ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతల ఆరోపణల నేపథ్యంలో పర్యటన

### రాత్రి రామగుండంలో బస చేయనున్న బీఆర్ఎస్ బృందం

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం వెళ్లనుంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే వారంతా బయలుదేరనున్నారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

మిగతా 2 లో

## సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

### సింగరేణిని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

### లోక్ సభ సాక్షిగా కేంద్రం స్పష్టం




న్యూ ఢిల్లీ, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కల్పతరువు సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సింగరేణిని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని లోక్ సభ సాక్షిగా కేంద్రం స్పష్టం చేసింది. కాగా, బుధవారం లోక్ సభలో

మిగతా 2 లో

## అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం

### కేంద్ర బడ్జెట్ విషయంలో ఏకతాటిపై పోరాడుదాం :కేటీఆర్



.. వివరాలు 2లో



## బీపీఎల్ కుటుంబాలకు ప్రత్యేక కొత్త రేషన్ కార్డులు జారీ

### శాసనమండలిలో ప్రకటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, జులై 24 (తీన్మార్ న్యూస్): కొత్త రేషన్ కార్డుల కోసం మరోసారి దరఖాస్తులను ఆహ్వానించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త రేషన్‌కార్డులు, కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల కోసం వేర్వేరుగా దరఖాస్తులు

మిగతా 2 లో




## మోడీ సర్కార్ రాష్ట్రానికి చేసింది ఏమి లేదు

### గాడిద గుడ్డని జోరుగా ప్రచారం

### సిటీలోని పలు బస్ స్టాప్‌లలో వెలిసిన పోస్టర్లు

తెలంగాణ బ్యూరో, జులై 24 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సమయంలో తెలంగాణకు పదేండ్లుగా అధికారంలో వున్న మోడీ సర్కార్ చేసింది ఏమి లేదని, గాడిద గుడ్డని ప్రచారం చేసిన కాంగ్రెస్ మళ్లీ నిన్న పార్లమెంట్ బడ్జెట్‌లో తెలంగాణకు మోడీ సర్కార్ ఏమి ఇవ్వలేదంటూ ఫైర్ అయింది. తెలంగాణ నుండి 8 ఎంపీ సీట్లను గెలిపిస్తే రాష్ట్రానికి మోడీ సర్కార్ గాడిద గుడ్డు ఇచ్చిందంటూ సిటీలోని పలు బస్ స్టాప్‌లలో పోస్టర్లు వెలిశాయి. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు బస్టాండ్లకు హోర్డింగ్‌లకు గాడిద గుడ్డు పోస్టర్లు దర్శనమిచ్చాయి. అయితే ఎంపీ ఎలక్షన్ క్యాంపెయిన్‌లో గాడిద గుడ్డును ప్రధానంగా వాడుకోగా మళ్లీ ఈ అంశం తెరపైకి రావడం ఆసక్తిగా మారింది.

# రెండో విడత రుణమాఫీ విడుదలకు సిద్ధమవుతున్న సర్కార్



**మొదటి పేజీ తరువాయి**

లక్షలోపు లోన్ తీసుకున్న రైతులకు చాలా మందికి మాఫీ కాలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీటికి అధికారులు పలు రకాల కారణాలు చెబుతున్నారు. రేషన్‌కార్డులో ఎంత మంది రుణం తీసుకున్నా ఒక్కరికి మాత్రమే మాఫీ అవుతుందని కొన్ని జిల్లాలోని అధికారులు రైతులకు చెబుతుంటే కుటుంబంలో ఎంత మంది రుణం తీసుకున్నా వడ్డీతో సహ కలిపి రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ ఉంటుందని వీటిపై త్వరలోనే క్లారిటీ ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దీనిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని మంత్రి సూచించారు. ఇక లక్షలోపు రుణం తీసుకున్నవారికి వడ్డీతో కలిపి లక్ష క్రాస్ అయినవారికి మాఫీ కాలేదు. వారికి రెండో విడతలో మాఫీ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే రెండో విడత జాబితా ఎప్పుడు వస్తుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నరు. మొదట విడత డబ్బులు అకౌంట్లో జమ అయ్యేవరకే రెండో జాబితాను ఫైనల్ చేసి ప్రభుత్వానికి, బ్యాంకులకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు. రెండో విడత అర్హులైన రైతుల వివరాల లిస్టును జులై 29న ఈ వెబ్‌సైట్లో https://clw.telangana.gov.in/Login.aspx అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

# ఆదాయం పెరిగినా అభివృద్ధి శూన్యం




**మొదటి పేజీ తరువాయి**

సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్ధిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవ టానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు ఎ ్పనరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బ్జడెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బ్జడెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# వీధి కుక్కల దాడులపై దృష్టి సారించిన జీహెచ్ఎంసీ

## వీధుల్లో కుక్కల బెడదకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు




హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరుగుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. వీధి కుక్కల నియంత్రణపై దృష్టి సారించారు. వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు 040-21111111, 040-23225397కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని జీహెచ్ఎంసీ ట్వీట్ చేసింది. డాగ్ క్యాచింగ్ టీంలు నేరుగా వచ్చి వీధి కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించి స్టెరిలైజేషన్ చేస్తాయని పేర్కొంది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వీధికుక్కల దాడిలో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. కొందరు చనిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో వీదికుక్కల బెడదను నివారించేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ వీధి కుక్కల స్టెరిలైజేషన్, కుక్కల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

# అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం

హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం జరిగింది. తొలుత రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఢిల్లీలో పోరాడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. అందరం వెళ్లి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేద్దామన్నారు. ఏకతాటిపైకి వచ్చి పోరాడదామని కేటీఆర్ అన్నారు. కేంద్ర మంత్రులు నిధులు తెస్తారో రాజీనామా చేస్తారో తేల్చుకోవాలని తెలిపారు. ఈ మాటలకు సీఎం రేవంత్ రెడ్డి బదులిస్తూ ఢిల్లీలో దీక్ష చేసేందుకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష చేసేందుకు తాను సిద్ధమన్నారు. కేసీఆర్ వస్తే జంతర్ మంతర్ వద్ద తానూ దీక్షలో కూర్చుంటా అన్నారు. రాష్ట్రానికి నిధులు కోసమైనా కేసీఆర్ దీక్షకు ముందుకు రావాలని సీఎం రేవంత్ కోరారు. పాలక పక్ష నేతగా తాను వస్తా అని ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రావాలని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా తాను సిద్ధమన్నారు. సచ్చుడో తెలంగాణకు నిధులు తెచ్చుకునుడో జరగాలన్నారు.

# అసెంబ్లీ సమావేశాల పొడిగింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

అసెంబ్లీ సమావేశాలను పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆగస్ట్ రెండో తేదీ వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. సభలో 25వ తేదీన రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26 వ తేదీన సెలవు ఉండటంతో 27న బడ్జెట్ పై సాధారణ చర్చతో పాటు డిప్యూటీ సీఎం సమాధానం ఉండనుంది. తర్వాత 28 తేదీ మరో సెలవు ఉండగా 29 న 19 పద్దులపై చర్చతో పాటు ఆమోదం కూడా ఆరోజే ఉండనుంది. ఇక 30 న మరో 19 పద్దులపై చర్చించి, ఆమోదం తెలపనున్నారు. అలాగే 31 తేదీన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ, ఆమోదం జరగనున్నాయి. పొడిగించిన ఆగస్ట్ 1,2 తేదీలలో ప్రభుత్వ అజెండా, బిల్లులపై చర్చ చేపట్టనున్నారు. కాగా ముందుగా అసెంబ్లీ సమావేశాలు జూలై 31 వరకు జరిపించాలని నిర్ణయించినా చర్చలకు సమయం సరిపోదనే అంశాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం సభను ఆగస్ట్ 2 వరకు పొగించింది.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి

**మొదటి పేజీ తరువాయి**

తెలిపింది. అంతేగాక రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 27 జరగనున్న నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా బహిష్కరించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హక్కులకు భంగం కలిగించిందని, నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా ఈ నెల 27న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం జరగనుంది.

# బీపీఎల్ కుటుంబాలకు ప్రత్యేక కొత్త రేషన్ కార్డులు జారీ

**మొదటి పేజీ తరువాయి**

చేసుకోవాలని, ఇక నుంచి విడివిడిగా మంజూరు చేస్తామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం శాసనమండలిలో ప్రకటించారు. కౌన్సిల్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబాలకు ప్రత్యేకంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి సంబంధించిన అర్హత ప్రమాణాలు ఇప్పటికీ క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలనలో ఉన్నాయన్నారు. మేము నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను రెండు వారాల్లో ఖరారు చేస్తాము. రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను సరఫరా చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. కొత్త రేషన్ కార్డులకు అర్హత ప్రమాణాలు క్యాబినెట్ సబ్‌కమిటీ సిఫార్సుల ఆధారంగా ఉంటాయి అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీల సూచనలపై మంత్రి స్పందిస్తూ, కొత్త రేషన్ కార్డులు జారీ చేసే ముందు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తుదారుల ఆదాయం, భూమి, ఇతర అంశాలను సమీక్షిస్తుందని చెప్పారు. కొత్తవి ఇచ్చే వరకు పాత రేషన్‌కార్డులు చెల్లుబాటు అవుతాయని హామీ ఇచ్చారు. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు ఫార్మాట్ ఖరారు చేయబడుతోందన్న ఆయన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసారని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో వివక్షత ఆరోపణలను ఖండించిన కేంద్ర ఆర్థిక మంత్రి



**మొదటి పేజీ తరువాయి**

కలిగించడానికి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రతి బడ్జెట్‌లో దేశంలోని ప్రతి రాష్ట్రానికి పేరు పెట్టే అవకాశం రాదని ఆమె స్పష్టం చేశారు. బడ్జెట్ ప్రసంగంలో నిర్దిష్ట రాష్ట్రం పేరు పెట్టకపోతే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థం కాదని ఆమె అన్నారు. ఖాతాల ఓటు మరియు నిన్నటి బడ్జెట్ మధ్య, కేంద్ర మంత్రివర్గం మహారాష్ట్ర మరియు పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపిందని ఆమె అన్నారు. అంతకుముందు, బుధవారం సభ సమావేశమైనప్పుడు, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర బడ్జెట్ ప్రభుత్వాన్ని రక్షించే ప్రయత్నమని ఆరోపించారు. దీనిపై ప్రతిపక్షాలు నిరసన తెలపాలన్నారు. బడ్జెట్‌లో సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని అన్నారు. మంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు ఎగువ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు, ప్రతిపక్ష ఎంపీల వాయిదా నోటీసులను తిరస్కరించిన చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మాట్లాడుతూ, సభ ప్రతి సిట్టింగ్‌లో రోజువారీ వ్యవహారంగా మారుతున్నందున రాజకీయ పార్టీల నాయకులు ఈ అంశంపై పిలుపునివ్వాలని అన్నారు. అనూహ్య పరిస్థితుల్లో ఇటువంటి నోటీసులను ఆమోదించాలని తాను ఇప్పటికే సూచించినట్లు ఆయన తెలిపారు. గత 36 ఏళ్లలో ఆరు పర్యాయాలు మాత్రమే వాయిదా నోటీసులు స్వీకరించామని ఆయన తెలియజేశారు. లోక్‌సభలోనూ ఇదే అంశంపై ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. సభ సమావేశమైనప్పుడు, కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, డిఎంకె, టిఎంసి మరియు ఇతర సభ్యులు ఆంధ్రప్రదేశ్ మరియు బీహార్ మినహా రాష్ట్రాలతో వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ తమ కాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. సభలో విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రశ్నోత్తరాల సమయంలో సభను అంతరాయం కలిగించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ప్రతిపక్ష సభ్యుల తీరును ప్రశ్నించారు. అఖిలపక్ష సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లు సభను సజావుగా నడిపేందుకు అంగీకరించారని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభలో నిరసన తెలపడం సరికాదన్నారు.

# బీజేపీ ఎంపీలు డీఎన్‌ఏ టెస్టు చేయించుకోవాలంటూ విమర్శలు

**మొదటి పేజీ తరువాయి**

మండిపడ్డారు. బీజేపీ నేతలకు తెలంగాణ రక్తం ఉందా.. లేదా.. అని అసెంబ్లీలో పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలకు మాట్లాడే అవకాశమే లేదని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించారని, తల్లిని చంపి బిడ్డను తీసుకెళ్లారని కామెంట్ చేశారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. మోదీకి తెలంగాణ అంటే వివక్ష ఎందుకని ప్రశ్నించారు. నిజాలు చెబితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారని పొన్నం నిలదీశారు. మూసీ అంటే అవినీతి అంటున్నారని, సబర్మతిలో అవినీతి లేదా అని సూటిగా ప్రశ్నించారు. అక్షింతలు పంచి, మతం పేరుపై 8 సీట్లు గెలిచారని పొన్నం విమర్శించారు. పదేళ్లు కేంద్రంతో కొట్లాడమన్న బీఆర్ఎస్ అన్ని బిల్లులకు మద్దతిచ్చిందని, 7 మండలాలు ఏపీలో కలిపితే బీఆర్ఎస్ ఏం చేసిందని పొన్నం నిలదీశారు. మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లో ఉంటే మంత్రి అవుతానని అనుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో వ్యాఖ్యానించారు.

# నేడు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం

**మొదటి పేజీ తరువాయి**

వెళ్లనున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా ఎల్ఎండి రిజర్వాయర్ సందర్శిస్తారు. అనంతరం గురువారం రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ బృందం బస చేయనుంది. ఎల్లుండి 10గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టును బీఆర్ఎస్ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం రోజున సందర్శించారు. పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు తట్టుకుని మేడిగడ్డ నిలబడినట్లు ఆయన చెప్పుకొచ్చారు. దీనిపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృందం పర్యటనకు వెళ్లనుండడంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

# సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై క్లారిటీ ఇవ్వాలని పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ కోరారు. ఈ నేపథ్యంలో ఎంపీ వంశీ ప్రశ్నకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రిప్లై ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలంటే సంస్థలో 51 శాతం వాటా ఉన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయమే కీలకమని నొక్కి చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసే అంశం స్టేట్ గవర్నమెంట్ చేతుల్లోనే ఉందని కుండబద్దలు కొట్టారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఒడిషాతో చర్చించి సింగరేణికి ఒక బొగ్గు గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కిషన్ రెడ్డి తాజా ప్రకటనతో సింగరేణి ప్రైవేటీకరణపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

# బైజూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులు ఆందోళన

## కోర్సు పూర్తి కాకముందే బోర్డు తిప్పేసిన యాజమాన్యం

## బాధిత విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం




హైదరాబాద్, జులై 24 (తీన్మార్ న్యూస్): నారాయణగూడలోని బైజూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ముందుకు విద్యార్థులు ఆందోళనకు దిగారు. కోర్సు పూర్తి కాకముందే బైజూస్ యాజమాన్యం బోర్డు తిప్పేసిందని బాధిత విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేరశారు. నారాయణ గూడలోని ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ముందు బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2022 -24 కోర్సు కోసం ఒక్కొక్కరి వద్ద రూ. లక్ష యాభై వేలు వసూలు చేసి మధ్యలోనే బోర్డు తిప్పేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్సు మధ్య ఆపేసీ తమను రోడ్డుపై పడేశారని విద్యార్థులు అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తాము సివిల్స్ లో ఉద్యోగం సాధించాలని ఈ కోర్సు తీసుకున్నట్లు చెప్పారు. అయితే బైజుస్ సంస్థ 50 శాతం సిలబస్ కూడా పూర్తి చేయలేదని... ఇప్పుడు కోచింగ్ సెంటర్ కు తాళాలు చేశారని వాపోయారు. కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీను ఆడితే కోర్టులో కేసు నడుస్తుంది తమకు ఎలాంటి సంబంధం లేదని చేతులు ఎత్తేశారని తెలిపారు. బైజుస్ ఐఏఎస్ కౌచింగ్ సెంటర్ వల్ల సమయాన్ని, డబ్బును పోగొట్టుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని తమకు ప్రత్యామ్నాయం చూపాలని కోరారు విద్యార్థులు.

# రాబోవు 3రోజులు తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు

**మొదటి పేజీ తరువాయి**



కురుస్తాయంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. అధికారులు, జనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తెలంగాణలో మరో మూడు రోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం కేంద్రీకృతమైందని ప్రస్తుతం తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు మరికొన్ని జిల్లాల్లో ముసురు కొనసాగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వర్షాలు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. బుధవారం తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, ములుగు, కామారెడ్డి, సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలపడమే కాక ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. రానున్న మూడు రోజుల పాటు ఈదురు గాలులు, ఉరములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని చెట్ల కిందకు అసలు వెళ్లరాదని సూచించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# తెలంగాణకు తీరని అన్యాయం

మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ సర్కార్ మంగళవారం నాడు పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2024 బడ్జెట్ (2024-25) ముఖ్యంగా ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్‌ఎంఇ రంగాలపై దృష్టి సారించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మొత్తం 9 ప్రాధాన్యతా రంగాలను బడ్జెట్ ప్రసంగంలో వివరిచారు. రికార్డు స్థాయి లో ఆర్థిక మంత్రి వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 48.21 లక్షల కోట్లు బడ్జెట్‌ను ప్రకటించారు. తెలంగాణకు బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా కేంద్రం తొక్కిపెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో సమైక్య పాలకులు వివక్ష చూపితే స్వరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నది. ఈసారి బడ్జెట్‌పై అన్ని రాష్ట్రాలూ ఆశలు పెట్టుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఎపి, తెలంగాణ విభజన నాటి హామీలు అమలు చేస్తారని ఎంతగానో ఎదురుచూశారు. కానీ కేంద్ర బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం. కానీ ఎపికి లాభం చేకూరింది. అయితే తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో ఒరిగేదేమిటి కేవలం గుండు సున్నా మాత్రమే. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ మీద తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నది. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి కీలకమైన విభజన హామీలు, పారిశ్రామిక రంగంలో న్యాయంగా దక్కాల్సిన ప్రాజెక్టులు, పథకాలు, ప్రోత్సాహకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ నిరాకరణ ఇంకా కొనసాగుతున్నది. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్ ఎపి, బీహార్ బడ్జెట్ లాగా ఉంది. విభజన చట్టంలోని హామీలైన బయ్యారం స్టీల్ ప్లాంటు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీల విషయంలో ఇంతవరకు అతీగతీ లేదు. రైలు కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలు ఇప్పటివరకు పెండింగ్‌లోనే వున్నాయి. తెలంగాణ హామీలపైన ఉలుకుపలుకు లేదు. పారిశ్రామిక కారిడార్ స్పందన లేదు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి గత ఏడు నెలలుగా కేంద్ర మంత్రులను కలిసినా తెలంగాణకు దక్కింది శూన్యమే. తెలంగాణకు ఈ బడ్జెట్‌లో ఇచ్చింది గుండు సున్నా. తెలంగాణలో ఉన్న బిజెపి అక్కరకురాని చుట్టమని కెసిఆర్ గతం లో అభివర్ణించారు. అది ముమ్మాటికీ నిజం చేస్తున్న తెలంగాణ బిజెపి ఎంపిలు. బిజెపి అగ్రనాయకులు తెలంగాణకు వచ్చిన ప్రతిసారి నూరు నినాదాలు, హామీలు ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో నిత్యం వివక్ష చూపిస్తున్నారు. బిజెపి కేంద్రంలో అధికారం వచ్చిన తరవాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధర పెరిగాయి. సామాన్యుడు బతికే పరిస్థితి లేదు. 'మేకిన్ ఇండియా' తెలంగాణ భాగం కదా? దళితుల బతుకులు, పేదల బతుకులు మారేదిఎప్పుడు? 16 లోక్‌సభ స్థానాల్లో 8 కాంగ్రెస్, 8 బిజెపి దక్కించుకున్నా యి. ఎపిలో 16 మంది ఎంపిలతో కేంద్రాన్ని శాసిస్తున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా నోరు మెదపలేదు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు కేటాయింపుతో పాటు విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తామంటూ బడ్జెట్ 202425 ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రానికి ఆర్థిక సహకారం అందిస్తామంటూ సీతారామన్ ప్రకటన చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటన చేశారు. విశాఖ- చెన్నై ఇండస్ట్రీయల్ కారిడర్ అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. ఇక విభజన చట్టంలో పేర్కొన్న వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తామని, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయిస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కానీ తెలంగాణ మాట పలకడానికి ఆర్థిక మంత్రి ఇష్టపడడం లేదు అనుకుంట? ఏ దేశ అభివృద్ధిలోనైనా రవాణా అత్యంత కీలకం. తక్కువ ఖర్చుతో ప్రయాణాలకు, వస్తు రవాణాకు రైల్వే ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ తెలంగాణ ప్రాంతంలో పదేళ్లలో రైల్వేలో జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమే. రైల్వే నెట్‌వర్క్ విషయంలో అత్యంత వెనుకబడిన తెలంగాణకు బడ్జెట్‌లో తక్కువ నిధులే వస్తున్నాయి. రాష్ట్రానికి ఇప్పటి వరకూ 30 రైల్వే ప్రాజెక్టులు మంజూరైనా అవి కార్యరూపం దాల్చాలంటే కనీసం రూ. 85 వేల కోట్లు అవసరమని అంచనా. కానీ, గత సంవత్సరం బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 4,418 కోట్లే కేటాయించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండటంతో బడ్జెట్ కేటాయింపులపై భారీ అంచనాలు ఉన్నాయి. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. తెలంగాణలో ప్రస్తుతం అమృత్ భారత్ కింద 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నారు. ఇందుకోసం భారీగా నిధులు అవసరం. మొదట లింగంపల్లిని హబ్‌గా చేయాలని భావించినా నిధుల లోటుతో ఆ ప్రతిపాదన మూలనపడింది. ఇక కాజీపేటలో వ్యాగన్ల ఉత్పత్తి యూనిట్‌కు నిధులు ఇవ్వాల్సి ఉంది. తెలంగాణలో లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాలను రైలు మార్గంతో అనుసంధానిస్తామంటూ గతంలో కేంద్రం ప్రకటించింది. రాష్ట్ర ఆవిర్భావానికి ముందుతో పోల్చితే తుది లొకేషన్ సర్వే (ఎఫ్‌ఎల్‌ఎస్) పూర్తయిన ప్రాజెక్టుల సంఖ్య దాదాపు రెట్టింపు అయింది. ఇప్పటికీ నాగర్‌కర్నూల్, సూర్యాపేట, నారాయణపేట వంటి జిల్లా కేంద్రాలకు రైలు మార్గం లేదు. గత పదేళ్లలో రూ. 10,912 కోట్ల విలువైన 5 ఎఫ్‌ఎల్‌ఎస్ ప్రాజెక్టులు మాత్రమే మంజూరయ్యాయి. తెలంగాణ అవసరాలతో పోల్చితే ఇది చాలా తక్కువ. కొడంగల్ మీదుగా వికారాబాద్ కృష్ణా మార్గంలో 122 కి.మీ కొత్త రైలు మార్గానికి సంబంధించి 2010లోనే సర్వే పూర్తయింది. రూ.787 కోట్లు అవసరమని అంచనా వేశారు. తెలంగాణ నుంచి గోవా వెళ్లేందుకు ఇది దగ్గరి దారి. రైల్వే బోర్డుకు 2012లో నివేదిక ఇవ్వగా, 2023 సెప్టెంబరులో ఎఫ్‌ఎల్‌ఎస్‌కు అనుమతులు వచ్చాయి. ఈ పదేళ్లలో అంచనా విలువ సుమారు రూ. 2,196 కోట్లకు పెరిగింది. శంషాబాద్ - విజయవాడ సెమీ హైస్పీడ్ కారిడార్ సర్వేకు రైల్వేబోర్డు గత సంవత్సరం ఆమోదం తెలిపింది. ఈ మార్గంలో గంటకు 220 కి.మీ గరిష్ఠ వేగంతో రైళు ప్రయాణించే అవకాశం కనిపిస్తున్నాయి. ఇంకా ప్రాథమిక ఇంజినీరింగ్, ట్రాఫిక్ సర్వే జరుగుతుంది. కరీంనగర్ %-% హసన్‌పర్తి మధ్య 62 కి.మీ కొత్త రైలుమార్గం సర్వే నివేదిక 2013లో రైల్వేబోర్డుకు పంపించారు. అప్పట్లో దాని అంచనా వ్యయం రూ. 464 కోట్లు. ఇప్పుడు రూ. 1,116 కోట్లకు చేరింది. సికింద్రాబాద్ - కాజీపేట మార్గంలో ప్రస్తుతం రెండు లైన్లు ఉన్నాయి. 85.48 కి.మీ మూడో లైను నిర్మాణం కోసం 2014లో సర్వే పూర్తయితే 2018లో ప్రాథమిక సర్వే నివేదిక తయారైనా ఉలుకూలేదు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన కిష్టిపాటి అంజిరెడ్డి

## బీఆర్ఎస్ పార్టీ పాలకవీడు మండల అధ్యక్షులు



పాలకవీడు, జూలై 24 (తీన్మార్ న్యూస్): బుధవారం కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలోని అంజిరెడ్డి నివాసం నందు కిష్టిపాటి అంజిరెడ్డి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదినం సందర్భంగా కిష్టిపాటి అంజిరెడ్డి మాట్లాడుతూ నవతరం నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అన్నారు. రాష్ట్ర పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక నాయకుడు మరియు ఐటీ రంగంలో దేశంలో నే ప్రథమ స్థానంలో నిలిపిన నవతరం నాయకుడు భవిష్యత్ లో మీ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు ఎల్లవేళలా చల్లగా ఉండాలి అని ఆకాంక్షిస్తు పాలకవీడు మండల ప్రజల పక్షాన జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణ రెడ్డి, అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, ఉపాధ్యక్షులు మంద నాగయ్య, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బాండవత్ రామారావు, షోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహబూబ్ అలీ, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, యూత్ సభ్యులు రామావత్ అశోక్ నాయక్, పెరుమాళ్ళ సతీష్, నమన్వయ సమితి కమిటీ సభ్యులు సారెడ్డి సైదిరెడ్డి,రాంబాబు, సిద్దు, రాజు, జానీ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమంలో 3వ రోజు స్పోర్ట్స్ డే



టేక్మాల్, జులై 24 (తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమంలో మూడోరోజు స్పోర్ట్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నర్సింలు మాట్లాడుతూ మన దేశీయ క్రియాశీలతల గురించి గిల్లి దండా, సర్కిల్ కర్చీఫ్ గేమ్, పుంగిరి పూత, వంగుడు దూకుడు, యోగ, చింత గింజల ఆట, పులి జీతం, ఓమను గుంతలు, చదరంగం, క్యారమ్స్, గోలీలాట, ఇసుకలోపుల్ల, దాగుడుమూతలు, మన దేశ క్రియ శీలతల గురించి వాటి ప్రాముఖ్యత ఉపయోగాల గురించి తెలిపారు. తద్వారా శారీరక మానసిక ఒత్తిడి అలసటను క్రీడలు దూరం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, నాగేందర్, శ్రీధర్, అశోక్, మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యం.. ఇబ్బంది పడుతున్న ప్రజలు

పెబ్బేరు, జూలై 24 (తీన్మార్ న్యూస్): గ్రామాలలో పంచాయతీల పైన ప్రత్యేక పాలన పగబట్టింది. పంచాయతీ కార్యదర్శుల, స్పెషల్ ఆఫీసర్ల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెబ్బేరు మండలం శాఖపూర్ వై.గ్రామ నివాసి సంద చెన్న కేశవులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్థానిక సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కోరుతున్నాను. సర్పంచుల కాలం ముగియడంతో గ్రామపంచాయతీ లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డ్రైనేజీలలో చెత్త బురద నిలిచి పోవడం వల్ల దోమలు అధికంగా పెరిగాయి. మురికి నీరు నేరుగా రోడ్ల పై నిలిచిపోవడం వల్ల రాక పోకలకు అంతరాయం కలుగుతుంది. పరిశుద్ధం. బ్లీచింగ్ పౌడర్. చల్లక పోవడం వల్ల దోమల సంచారం పెరిగిపోయాయి.దినికి తోడు డెంగు, మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే హెల్త్ క్యాంపు లాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. అలాగే వీలైనంత తొందరగా మీడియా మిత్రుల ద్వారా అధికారులను కోరడమేమనగా గ్రామాల్లో స్థానిక పరిపాలన వ్యవస్థ లేకపోవడం వలన అభివృద్ధి లేక సమస్యలు పెరిగిపోయాయి. కావున ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



# సాగర్ నీటితో చెరువులను నింపాలి



నేరేడుచర్ల, జులై 24 (తీన్మార్ న్యూస్): సాగర్ ఎడమకాలవ ఆయకట్టు గ్రామాల్లో నీ ఊర చెరువులను సాగర్ నీటితో నింపాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సాగరాయకట్టు ప్రాంతాల్లోని గ్రామాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయని గ్రామాల్లో బోర్లు బావులు నీటిమట్టం పూర్తిగా పడిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. ఆర కోర వర్షాలు వస్తున్న చెరువుల్లోకి చుక్కనీరు రావడంలేదని ఇంటి అవసరాలకు వాడుకునే నీరు సైతం ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం సాగర్ నీటితో ఊర చెరువులను నింపితే గ్రామాల్లో నీటి ఊట నిలువలు పెరిగి ప్రజలకు, జంతుజాలాలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే తాగునీటి అవసరాల కోసం ఎడమకాల ద్వారా నీటిని విడుదల చేసి ఉన్నప్పటికీ గ్రామాల్లో ఉన్న పరిస్థితులు అర్థం చేసుకోకుండా కేవలం కొన్ని ప్రాంతాలకే నీటిని పరిమితం చేయడం సరైనది కాదని నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇబ్బందులను పరిశీలించి గ్రామ ఊర చెరువులను వెంటనే నింపాలని కోరారు.

# జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేరళ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ గోలి మధుసూదన్ రెడ్డి



నేరేడుచర్ల, జూలై 24 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బడ్జెట్ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ఎండగట్టారు, కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణకు అనేక రకాలుగా అభివృద్ధి మరియు సంక్షేమంలో మంచి బడ్జెట్ ని అందజేసింది. కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందో హామీలు నెరవేర్చలేక కేంద్రం మీద నిందలు వేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పై ప్రజలలో వ్యతిరేకత మరియు గ్యారెంటీల పేరుతో ఏదో అదృష్టవశాత్తు ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని దూషించడం చేతకానితనానికి నిదర్శనం అన్నారు, రైతులను కర్షకులను మహిళలను గ్యారంటీల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారని మభ్యపెడుతున్నారని వారు అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రతి పథకానికి రేషన్ కార్డు లింకు పెట్టి మాయచేస్తున్నారన్నారు.
ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్ కుమార్ యాదవ్, పాలకవీడు మండల అధ్యక్షులు గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, పల్లెపంగ వీరబాబు, జూలూరి అశోక్, తాళ్ల నరేందర్ రెడ్డి, కదారి ఎల్లయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి బక్కిరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మంద లాజర్, చింతలచెరువు సతీష్, కాల్వ సైదులు, నాగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నరి నాయక్, కొనతం కిరణ్, దేవి రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చల్లా



పరకాల, జులై 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు యొక్క నేడు పుట్టినరోజు సందర్భంగా హైదారాబాద్ లో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఆత్మకూర్, జులై 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం బిఆర్ ఎస్పార్టీ అధ్యక్షులు ఎం.రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పరితపించే శ్రామికుడు, ఐటీలో తెలంగాణను మేటిగా నిలిచిన దర్శనికుడు,నవ శకానికి దీక్ష,యూత్ ఐకాన్ డైనమిక్ లీడర్,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఆత్మకూర్ బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, తప్పంమోసిన్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం శ్రీధర్ గౌడ్, వీరేశలింగం,పుట్నాల రమేష్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమం

## సద్వినియోగం చేసుకోవాలని సూచించిన డిఎం వి. జ్యోత్స్న



ములుగు, జులై 24 (తీన్మార్ న్యూస్): గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలిపారు. గురువారం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు .99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని కావున ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలియజేశారు.

# మ్యూచువల్లో స్థానికతను అమ్ముకున్న వారికి మళ్ళీ స్థానికత ఎక్కడిది

## పీఆర్టియూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్



హన్మకొండ, జులై 24 (తీన్మార్ న్యూస్): గతంలో జరిగిన సాధారణ బదిలీల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు తమ స్థానికతను మ్యూచువల్ బదిలీల్లో డబ్బు రూపంలో అమ్ముకున్న వారికి మళ్ళీ ఇప్పుడు జరుగుతున్న 317 బదిలీల్లో స్థానికత కోసం అవకాశం ఎక్కడిది అని అసలు అలాంటి వారి వల్లనే జూనియర్ ఉద్యోగులకు నష్టం జరిగిందని పీఆర్టియూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఒక సమావేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం మీడియా సమావేశంలో దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో జరిగిన బదిలీల్లో వారు స్థానికతను అమ్ముకున్నారని, వారు ఇప్పుడు మళ్ళీ అవకాశం కల్పించాలని అని అనడం ఎంత వరకు సమంజసమో వారికీ తెలియాలని, ఇలా స్థానికత అమ్ముకున్న వారి వలన చాలా మంది జూనియర్ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని అలాంటి వారికి ప్రస్తుతం జరుతున్న 317 బదిలీల్లో మళ్ళీ అవకాశం ఇవ్వడం వలన మళ్ళీ నష్టం జరుగుతుందని, లాభ పడ్డ వారే మళ్ళీ లాభ పడడం అవుతుందని ఇది సమంజసం కాదని, అలాంటి వారి వలన మళ్ళీ జూనియర్ ఉద్యోగులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారినీ ప్రభుత్వం గుర్తించాలని, 317 అంటేనే స్థానికత అంశం అని, వెబ్ పోర్టల్ లో అప్లై చేసుకున్నా కూడా ఫైనల్ లిస్టో పేరు లేని వారికి,అసలే అప్లై చేయని వారికి కూడా అవకాశం కల్పించాలని అన్నారు.అలాగే అప్లై చేసుకున్న ప్రతి ఉద్యోగిని వారి సొంత జిల్లాకు పంపించాలని పోస్ట్ ల కొరత తక్కువగా ఉన్న యెడల సూపర్ న్యూమరి పోస్ట్లు క్రియేట్ చేసిన అయిన అందరికీ న్యాయం చేయాలని 317 సబ్ కమిటీ నీ, ప్రభుత్వాన్ని కోరారు.

# దనసరి సూర్య జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శివిరం

### యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలి

### జిల్లా యువజన కాంగ్రెస్ నేతలు వెల్లడి

ములుగు, జులై 24 (తీన్మార్ న్యూస్): ఈ నెల జులై 26 రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య పుట్టిన రోజు సందర్భంగా ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగులో తలా సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన కాంగ్రెస్ నేతలు ఆకుతోట అన్వేష్, నేపాల్ రావు, కుక్కల నాగరాజు, మధులు తెలిపారు. బుధవారం వారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈ రక్తదాన శిబిరానికి 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని, ఇట్టి రక్తదాన శిబిరంలో ములుగు జిల్లాలోని



చుట్టుపక్కల గ్రామాల యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరం ఉదయం 8:30 గంటల నుండి 4:00 గంటల వరకు కొనసాగుతుందని అన్నారు.

# ముదిరాజులను బీసీడీ నుండి బిసిఏ గా మార్చాలి

### తెలంగాణ ముదిరాజుల మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి

వరంగల్, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముదిరాజులను బీసీడీ నుండి బిసిఏగా మార్చాలని ప్రధాన డిమాండ్ తో గీసుగొండ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులను బిసిడి నుండి బిసిఏగా మార్చాలని ప్రధాన డిమాండ్తో ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేస్తూ రాష్ట్రంలోనే ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజుల ను బిసిడి నుండి బీసీఏగా మార్చి ముదిరాజులను అన్ని విధాలుగా ఆదుకోవాలని మరియు



ముదిరాజులకు మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేసి 1000 కోట్లను మంజూరు చేయాలని అదేవిధంగా ముదిరాజులకు 75 శాతం సబ్సిడీతో కూడినటువంటి నిధులను ప్రతి సభ్యునికి ప్రతి సభ్యునికి అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్ కంబాల కోటి, మనుగొండ అధ్యక్షులు ఎంబాడి నర్సింహస్వామి, ఎలుకుర్తి అధ్యక్షులు భూసాని రఘు, కొమ్మాల అధ్యక్షులు దూల ఉపేందర్, పోతరాజుపల్లి అధ్యక్షులు ఉడుత బోయిన వేణు, ఊకల్ అధ్యక్షులు కొత్తగట్టు కోటి, బోయిని శ్రీను, ఎంబాడి పరమేష్ తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేక కేంద్ర ప్రభుత్వం పై నిందలా

### కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి
### రేషన్ కార్డుల విషయంలో మభ్యపెడుతోంది ప్రభుత్వం
### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
### జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేరళ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్

నేరేడుచర్ల, జూలై 24 (తీన్మార్ న్యూస్): హామీలు అమలు చేయలేక కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం నిందలు మానుకోవాలని, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయించ లేదని కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం సరికాదని నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేరళ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ గోలి మధుసూదన్ రెడ్డి. అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ఎండగట్టారు, కేంద్ర బడ్జెట్ విషయంలో తెలంగాణకు అనేక రకాలుగా అభివృద్ధి మరియు సంక్షేమంలో మంచి బడ్జెట్ ని అందజేసిందని. కాంగ్రెస్ పార్టీ ఏవైతే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందో హామీలు నెరవేర్చలేక కేంద్రం మీద నిందలు వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీఆరెస్ పార్టీ పై ప్రజలలో వ్యతిరేకత మరియు గ్యారెంటీల పేరుతో ఏదో అదృష్టవశాత్తు ముఖ్యమంత్రి అయ్యారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని దూషించడం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. రైతులను కర్షకులను మహిళలను గ్యారంటీల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారని మభ్యపెడుతున్నారని వారు అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రతి పథకానికి రేషన్ కార్డు లింకు పెట్టి మాయచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా



అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్ కుమార్ యాదవ్, పాలకవీడు మండల అధ్యక్షులు గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, పల్లెపంగ వీరబాబు, జూలూరి అశోక్, తాళ్ల నరేందర్ రెడ్డి, కడారి ఎల్లయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి బక్కిరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మంద లాజర్, చింతలచెరువు సతీష్, కాల్వ సైదులు, నాగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నరి నాయక్, కొనతం కిరణ్, దేవి రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూ. ఆర్టిస్ట్ లకు అండగా ఐఎన్టియుసి ఫెడరేషన్

### బ్రతుకంటే ఆటబొమ్మలు కాదు
### వారికి జరుగుతున్న అన్యాయంపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు
### కలిసిరావాలని పిలుపునిచ్చిన ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు

పెబ్బేరు, జూలై24 (తీన్మార్ న్యూస్): రోడ్డుపై నిలుచొని ప్రతి నిత్యం పనిచేసేదృష్టిలో, పనికోసం సినిమా



అది ఓ రంగుల ప్రపంచం. తెరపై కమ్మని కదలతో కనువిందు చేస్తూ కనిపించే తెలియని కలల ప్రపంచం. వాస్తవీకతకు కనుచూపుదూరంలో కూడా దరిచేరలేని దరిద్రపు జీవితంతో ఊగిసలాడే దారుణజీవన విధానాల పూట గడవని రోజులతో ఈ రోజు గడవనీ రేపు నేనేంటో చూపుతానని విర్ర వీగే వెర్రి జీవితాల జీవన ప్రపంచం సినిమా ప్రపంచం. ఇటువంటి జీవితం గడుపుతున్న కొన్ని వేల, లక్షల మంది కార్మికులకు ఎవరి తోడులేక ప్రభుత్వ సహకారం అందక సరియైన గుర్తింపు లభించక ఎవరిని కలవాలో తెలియక, కలిసినప్పటికి కావలసిన అంశం ప్రస్థావించక ప్రతి నిత్యం ఏదో ఒక వేషంతో, మరేదో ఒక అవకాశం కోసం పడిగాపులు కాసి ప్రతి క్షణం నరక యాతనను అనుభవిస్తూ రంగుల ప్రపంచంలో తెరముందు తెరవెనుక అనే దుర్భర వ్యత్యాస జీవనాన్ని గడుపుతున్న అనేకమంది లక్షల జీవితాలకు ఫెడరేషన్ అండగా ఉండబోతుందని కాంగ్రెస్ పార్టీ కార్మికుల విభాగం ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం ప్రకటనలో తెలియజేశారు. ఎన్నో ప్రభుత్వాలు



మారాయి మరెందరో ముఖ్యమంత్రులు మారారు. కానీ ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రములో ఉన్న ప్రతి అభాగ్యుడి జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా పనిచేస్తూ తనదృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై వేగంగా స్పందిస్తూ ముందుకు వెళ్తున్నారు. కావున కార్మికుల కష్టాలను కడతేర్చే దిశగా ఎందరో కార్మికులకు అండగా కార్మిక విభాగం ఐఎన్టియుసి ఫెడరేషన్ కదలి వస్తుందని కటిక దరిద్రంలో ఉన్న జీవితాలకు వెలుగులు నింపేందుకు తనవంతు బాధ్యతతో ప్రభుత్వంతరపున ప్రతి ఒక్కరికీ సహకారం అందేలా కృషి చేస్తానని తన దృష్టిలో ఉన్న సమస్యలే కాక మరిన్ని సమస్యలను ఫెడరేషన్ దృష్టికి తీసుకువస్తే బాధ్యతాయుతంగా ప్రభుత్వపెద్దలను ఒప్పించి సమస్యల పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తానని హామీఇస్తూ అన్ని రంగాల సినిమా కార్మికులు సంఘాలు మాతో చేయి కలపాలని ఒంటరిగా చేసే ప్రయత్నంకన్నా సంఘటితమై చేసే సమయ స్ఫూర్తి మిన్న కావున సినీకార్మికుల చిన్న పెద్ద సంఘాలు అన్నీ కలిసి రావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం పిలుపు నిచ్చారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల, జులై 24 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,చందమళ్ళ జయ బాబు, మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్, నాగెండ్ల శ్రీధర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు, అరిబండి సురేష్ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి, చిత్తలూరు సైదులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రాపోల్ నవీన్,ఆరో వార్డు కౌన్సిలర్, తాళ్లూరి సాయిరాం, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, అనంతు శ్రీనివాస్ గౌడ్, ఇనుపాల పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాజేష్, ఇంజమూరి రాములు.చిట్యాల శ్రీను,మరు శీను,ఇంజమూరి



శీను, పోకబత్తిని శేఖర్, సుదర్శన్, లక్కమల రవీందర్, చారగుండ్ల కాశి గౌడ్, భరత్ గౌడ్, సత్యనారాయణ, ఇంజమూరి వెంకటేశ్వర్లు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవిష్యత్ తరాలకు ఆశాకిరణం కేటీఆర్

### పార్టీ శ్రేణులకు అండగా నిలబడతాం
### ప్రతిపక్షంలోనూ ప్రజల పక్షంగానే పోరాడుతున్న యోధుడు
### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, జులై 24 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు వాటి వివరాలు చెప్పట్టడం జరిగింది. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా భద్రకాళి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీఆర్ పేరిట అర్చన, అభిషేకం చేయించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మొక్కులు చెల్లించారు. అమ్మవారి కృపాకటాక్షాలు కేటీఆర్పై, బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ శ్రేణులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. హనుమాన్, సాయిబాబా, గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధార్మిక భవనంలోని వేద పాఠశాల విద్యార్థులకు వేద గ్రంథాలను, వస్త్రాలను కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఆశీర్వచనాలు అందించారు. గిఫ్ట్ ఏ







స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారులకు గొడుగుల అందజేశారు. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా ప్రాంతం, సుబేదారి, బాలసముద్రం, అదాలత్, ప్రాంతాల్లో రోడ్ల వెంట ఉన్న చిరువ్యాపారులకు గొడుగులను అందజేశారు. పేదల పక్షపాతి బీఆర్ఎస్ అని, సామాన్యుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు. బాలసముద్రం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం కేక్ కటింగ్, కేటీఆర్ జన్మదినం సందర్భంగా బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని అన్నారు. సేవాస్ఫూర్తితో సమాజం కోసం నిరంతరం శ్రమిస్తామని అన్నారు. సమాజిక సేవా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ముందువరుసలో ఉంటారని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ను పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అదాలత్లోని మదర్సాలలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం విద్యార్థులు దివ్య ఖురాన్ను పటించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయ్ భాస్కర్, జోరిక రమేష్, సిరాజుద్దీన్, మేకల బాబురావు, కుసుమ లక్ష్మీ నారాయణ, తండమల్ల వేణు, మాజీ ఎంపీపీ రఘు, నాయకులు నరెడ్ల శ్రీధర్, సల్వాజీ రవీందర్ రావు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, ఖుద్దూస్, డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పదవి ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజలమధ్దే

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి నియోజకవర్గం, జులై 24 (తీన్మార్ న్యూస్): అనుక్షణం రైతాంగం పైన ధ్యాసే, తెలంగాణ రాష్ట్రం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పామిరెడ్డిపల్లి పర్యటనలో భాగంగా ఆ గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి, ఆధునిక వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన టమాట తోటను పరిశీలించి సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఉన్నతమైన వంగడాలు మరియు, సేంద్రీయ పద్ధతిలో కూరగాయల పంటలు సాగు చేసి సమాజంలో ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడాలని రైతులకు సూచించడం జరిగింది. అనంతరం దోడగుంటపల్లి (పామిరెడ్డిపల్లి ) గ్రామానికి చెందిన పానుగంటి సురేష్



కుమార్ నూతనంగా నిర్మిస్తున్న ఫామ్ ను సందర్శించి సూచనలు సలహాలు చేసి, నిరుద్యోగ యువత, వ్యాపారాల వైపు దృష్టి మళ్లించాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు.

# జవహర్ నగర్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జవహర్ నగర్, జూలై 24 (తీన్మార్ న్యూస్): టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం జవహర్ నగర్ ఐదవ డివిజన్లో జక్కుల భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, సంధ్య, మహిళలు కార్యకర్తలు, తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.



# రామినేని ఉదయ్ మృతి దిగ్భ్రాంతికరం

### జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి

గరిడేపల్లి, జూలై 24 (తీన్మార్ న్యూస్): భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ సర్పంచ్ స్వర్గీయ రామినేని ప్రభాకర్ తనయుడు ఉదయ్ (36) ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని భాజపా జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని స్వస్థలమైన మర్రికుంట గ్రామంలో ఆయన భౌతిక కాయంపై పుష్పగుచ్చాల నుంచి నివాళులర్పించారు. భాజాపా ఉన్నతికి రామినేని కుటుంబం చేసిన ఎనలేని కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రామినేని



కృష్ణయ్య, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎడవెల్లి బాటసారి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు షేక్ మీరా, జెనిగల శ్రీనివాస్, చిత్తలూరి సోమయ్య, ఎడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం

వనపర్తి నియోజకవర్గం, జూలై 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో మహిళా మోర్చా జిల్లా కార్యవర్గం సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్ప రెడ్డి విచ్చేస్థారని, మాజీ కౌన్సిలర్ వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏ సీతారాము తెలియజేశారు. ఈ సందర్భంగా శిల్పా రెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు నిర్మలా సీతారామన్, అన్ని రాష్ట్రాలకు బలుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా సమానంగా ఉందని వారు అన్నారు. అది తెలియక కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం పైన విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని, గతంలో తెలంగాణకు ఎన్ని నిధులు నరేంద్ర మోడీ గారు మంజూరు చేశారు. ఒకసారి కాంగ్రెస్ వారు ఆలోచించుకోవాల్సిందిగా వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోతే ఏ రాష్ట్రం కూడా ముందుకెళ్లదని గ్రహించుకొని మాట్లాడాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు జ్యోతి, అలివేలమ్మ బిజెపి జిల్లా అధ్యక్షులు



నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి, అరుణ, కవిత, పద్మ, మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, బండారు కుమార్, స్వామి, బచ్చు రాము, రాయన్న సాగర్, సూగురు రాము, పి ఎమ్ రాము, విజయ్, రాఘవేందర్, కేశవులు,,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వందేమాతరంతో ఈ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు ప్రారంభించారు. తర్వాత శిల్పా రెడ్డికి శాలువాతో గజమాలతో ఏ కావ్య శ్రీ, ఏ భవ్య శ్రీ,, ఏ సీతారాములు ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధిని ఓర్వలేకే అపనిందలు

### ఎమ్మెల్యే మేఘారెడ్డి





వనపర్తి నియోజకవర్గం, జూలై 24 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై అపనిందలు మోపుతున్నారని రైతు రుణమాఫీలో అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ అవుతుందని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి బ్యాంకులో రైతులు ఆనందంగా వారి వారి రుణమాఫీ ఖాతాలను పునరుద్ధరించుకుంటున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గోపాల్పేట మండలంలోని గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించి బ్యాంకు వద్ద ఉన్న పలువురు మహిళ రైతులతో ఆయన మాట్లాడారు. వారికి లక్ష రూపాయల రుణమాఫీ అయిందని మహిళ ఎంతో ఆనందంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా పథకాలు నిరుపేదలకుఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉచిత బస్ ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేసారు.అనంతరం ఎంఎల్ఏ బ్యాంక్ మేనేజర్తో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు అవసరమున్న ప్రతి ఒక్కరికీ తిరిగి రుణం అందించాలని ఎంఎల్ఏ సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### మండల ఏఈఓ పుష్పలత

పెబ్బేరు, జూలై 24 (తీన్మార్ న్యూస్): అర్హులైన రైతులు రైతు బీమా చేసుకోవాలని ఏఈఓ పుష్పలత తెలిపారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మంగళ, బుధవారం రైతు బీమా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 59 వయస్సు ఉన్న వారు రైతుబీమాకు అర్హులన్నారు. కొత్తగా పట్టా పాసుబుక్ 28 జూన్ 2024 రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు, ఇప్పటి వరకు రైతు బీమా నమోదు చేసుకోని రైతులు వచ్చే నెల 4వ తేదీ వరకు రైతుబీమా చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు రైతు బీమా ఫారం,పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా దారు స్వయంగా రైతు వేదిక దగ్గర అందజేయాలన్నారు. రైతుబీమాలో తప్పుల సవరణకు ఈ నెల 29 వరకు అవకాశం ఉందన్నారు. రైతు బీమా కోసం రైతులు కేవలం దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ అధికారులకు అందిస్తే చాలు ఏటగటాల్సిన బీమా కిస్తులను ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆమె అన్నారు. రైతు కుటుంబాలు పెద్దదిక్కుగా




ఉండే అకాల మరణం సంభవించినప్పుడు వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు వారికి చేదోడుగా నిలిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీమా పథకాన్ని అమలు చేసిందని నామినేకి ఐదు లక్షల బీమా వర్తించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందని ఆమె అన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు సమీపిస్తున్న రైతులు ముందుకు రాకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సిందే అని ఆమె అన్నారు

# మండల కేంద్రంలో కేటీర్ జన్మదిన వేడుకలు

వనపర్తి నియోజకవర్గం, జూలై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర శ్రేయస్సు కోసం అనునిత్యం శ్రమించే వ్యక్తి కల్వకుంట తారక రామారావు అని, కేటిర్ జన్మదిన వేడుకల్లో బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు. ఐటీలో తెలంగాణను మేటిగా నిలిపిన దార్శనికుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు, సిరిసిల్ల శాసన సభ్యులు మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కేక్ కట్ చేసి కల్వకుంట్ల తారక రామారావుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సేనాపతి, పురుషోత్తం రెడ్డి, పల్లె రాములు, వాకిటి, నాగభూషణం, కొత్త వెంకటన్న, మండల అధికార ప్రతినిధి సింగిరెడ్డి



కురుమూర్తి, జంగం, రమేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ గౌడ్, మురళీ గౌడ్, గొల్ల, మొగిలయ్య, ఎస్.వెంకటస్వామి, ఏస్.భాను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

ఆత్మకూరు, జూలై 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మకూర్ స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేందర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు, అపరిచిత వ్యక్తుల ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దు, వాట్సప్ గ్రూపులో వచ్చే ఏపీకె ఫైల్స్ ని ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దు, మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించి వివరాలు తెలుపండి అని అంటే నమ్మవద్దు, మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దు. ఫేక్ అప్ లాంటి నకిలీ ఆప్ లో పెట్టుబడులు పెట్టరాదు, హెల్ప్ లైన్ నెంబర్లు కోసం గూగుల్



లో ఆన్లైన్లో సెర్చ్ చేయరాదు వంటి పలు ముఖ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు, ఏఎస్ఐ రోషన్న, కానిస్టేబుల్ వారి సిబ్బంది అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం మొండి చేయి

### కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పరకాల, జులై 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపించినందుకు రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్ లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజలకు మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలిలో కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మళ్ళీమళ్ళీ మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, బొచ్చు అనంత్ ఎండి రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, ఒంటరి రామ్మూర్తి, మెరుగు శ్రీశైలం, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ,



మడికొండ సంపత్, నలెల్ల అనిల్, ఏకు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సదన్ కుమార్, బొమ్మ కంతి చంద్రమౌళి, జాఫర్ రిజివి, దార్న వేణుగోపాల్, గడ్డం శివ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని, పసుల విజయ, లక్కం వసంత, కోమల, ఎండీ అలీ, గొట్టె రమేష్, దుప్పటి రాజేష్, మార్క రజినీకాంత్, బొచ్చు జెమినీ, బొచ్చు భాస్కర్, సంపత్, సాదిక్ పాషా, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్‌వాడీ బాట

### – జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్
### – ఆహ్లాదకరమైన విద్యా కేంద్రాలుగా అంగన్వాడీలను తీర్చిదిద్దాలి

ములుగు, జులై 24 (తీన్మార్ న్యూస్): రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. బుదవారం ములుగు మండలం జంగాలపల్లిలోని, గోవిందరావు పేట మండలం చాల్వాయి హాస్టల్ గడ్డ లోనిఅంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేసి పెయింటింగ్ జరుగుతున్న సరళిని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పరిశీలించి పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా గీస్తున్న ఈ చిత్రాల పెయింటింగ్ నాణ్యంగా, ఆకర్షణీయంగా వచ్చేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన విద్యా కేంద్రాలుగా అంగన్వాడీలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్వాడీల ద్వారా అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే పూర్వ ప్రాథమిక విద్యను పిల్లలకు అందించేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ముందుగానే శిక్షణను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అదే క్రమంలో జిల్లా లోని అంగన్‌వాడే కేంద్రాలను ఆహ్లాదకరంగా మలిచేందుకు, పిల్లలను ఆకర్షించేలా వివిధ చిత్రాలను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో జిల్లాలో 48 అంగన్వాడీ కేంద్రాలలో పిక్టోరల్ పెయింటింగ్స్ వేస్తున్నట్లు తెలిపారు. చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు, నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ




కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని అన్నారు. ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వినూత్నంగా స్మార్ట్ వాల్ పెయింటింగ్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయం లోనే ఎక్కువ చిత్రాలు పెయింటింగ్ చేయించి త్వరితగతిన ఈ పెయింటింగ్ కార్యక్రమాలను పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో సుందరీకరణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మా మాట అంగన్వాడీ బాటలో భాగంగా రాబోతున్న ఈ అంగన్వాడీ కేంద్రాల్లో మన జిల్లా అన్నీ అంశాల్లో ముందంజలో ఉండేలా జిల్లా స్థాయి అధికారుల దగ్గరనుండి అంగన్వాడీ టీచర్ వరకు ప్రతీ ఒక్కరూ భాధ్యతగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణ లత లేనినా, సి డి పి ఓ స్వాతి, కాంట్రాక్టర్ విజయ రామ్ రెడ్డి, తదితర పాల్గోన్నారు.

# నీరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యువకులు

వనపర్తి నియోజకవర్గం, జూలై 24 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలంలో 19వ తేదీన దురదృష్టవశాత్తూ మరణించిన తిక్క రాముడు కుటుంబానికి అదే కాలానికి చెందిన యువకులు చందా రూపంలో పోగుచేసి 30,000/- రూపాలయను అందించారు. తిక్క రాముడు కుటుంబం కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు హస్పిటల్ వెళ్లి చూపించుకొనే స్తోమత లేక మానసికంగా కృంగిపోయారు వారి కుటుంబ పరిస్థితినీ అర్థం చేసుకొని రాముడు దహన సంస్కారాలకు మరియు కుటుంబ ఆరోగ్య ఖర్చులకై కాలానీకి చెందిన యువకులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయగా అందించారు.



# డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి నియోజకవర్గం, జూలై 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం పాత మార్కెట్ యార్డ్ వద్ద పట్టణ వైద్యులు శివకుమార్ ఏర్పాటుచేసిన డెంటల్ ఆసుపత్రిని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ వీవోలకు కనీస వేతనం అమలు చేయాలి

ఆత్మకూర్, జులై 24 (తీన్మార్ న్యూస్): ఐకేపీ వివోలకు కనీస వేతనం అమలు చేసి గ్రేడింగ్తో సంబంధం లేకుండానే వేతనాలు చెల్లించా అని ఐకేపీ బీవోల ఆత్మకూరు మండల అధ్యక్షురాలు జయమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఐకెపి వివోల మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ వీవోలు 20 సంవత్సరాల నుంచి గ్రామాల్లో మహిళా స్వయం సంఘాలను ఏర్పాటు చేస్తూ మహి తోటు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలు విజ యవంతం చేస్తున్నారన్నారు. 10 సంవత్సరాలు దాటినా వీవోల బతుకులు ఏమి మారలేదన్నారు. వీవోలకు స్వేర్ కేవలం రూ. 5వేల గౌరవ వేతనం చెల్లిస్తుండున్నార సెల్ఫ్ గ్రూపు నుంచి రూ. 3వేలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ గ్రామ సంఘాలకు ఆదాయాలు లేకపోవడంతో వారి ఇవ్వలేకపోతున్నార న్నారు. ఈవోలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల సాధా రణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఆరులైన వీవోలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, జీవో నెంబర్ 58ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళా బృందంతో సైబర్ నేరాలపై అవగాహన

## యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు ఎస్సై లక్ష్మీ నరసయ్య





పాలకవీడు, జూలై 24 (తీన్మార్ న్యూస్): బుధవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకవీడు ఎస్సై లక్ష్మీనర్సయ్య పాలకవీడు మండల కేంద్రంలోని లోని కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు ప్రతి స్కూల్ లో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ సుజాత, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ అమర్నాథ్, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.గ్రామాలు, మున్సిపాలిటీ లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. డిపిఓ, ఎంపిడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.తహాశీల్దార్లు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు చెరువులు పరిశీలించాలనీ ఆదేశించారు.గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బందిఏ. ఈ.లు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలనీ. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ. ఈ.ఈ. ల ద్వారా నివేదికలను సమర్పించాలనీ ఆదేశించారు.గోదావరి వరద మట్టం పెరుగుతోందని, అందుకే మేడిగడ్డ ఈ.ఈ. వరద ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారులను గురించాలనీ సమాచారం ప్రజలకు చేరవేయాలనీ. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలనీ. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలనీ సూచించారు. వైద్య శాఖ పని చాలా ముఖ్యమని జిల్లా వైద్యాధికారి, సిబ్బంది మరియు ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలనీ. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలనీ ఆదేశించారు.వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలనీ. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# మొక్కను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ రాంబాబు

## చెట్లను నాటితే క్షేమం.. నరికితే క్షమం
## పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ యాదవ్



వనపర్తి నియోజకవర్గం, జులై 24 (తీన్మార్ న్యూస్): వన మహోత్సవం లో భాగంగా వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్ స్టేషన్ ఆవరణంలో కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ శివకుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి బుధవారం మొక్కలను నాటారు. సీఐ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించుకోవాలిని, ప్రకృతిని కాపాడాలని అన్నారు. పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది మొక్కను నాటితే వాటిని నరికితే క్షమం (కరువు) అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ కుమార్, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సోనూసూద్ వెంటనే క్షమాపణ చెప్పాలి

## ముర్దాడ్, జట్కా మాంసం ముస్లింలు తింటే తప్పేంటి అనే దమ్ముందా ?
## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



జగిత్యాల: ముస్లింలు నడిపించే హోటళ్ళలో రెస్టారెంట్లల్లో ముస్లింలు ఉమ్మేసిన తినుబండారాలను హిందువులు తింటే తప్పేమిటని రాముడు శభరి ఇచ్చిన ఎంగిలి పండ్లు తినలేదా అంటూ బాలివుడ్ నటుడు సోనూసూద్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని సోనూసూద్ హిందువులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని జగిత్యాల బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ముస్లింలు కేవలం హలాల్ చేసిన మాంసం మాత్రమే తింటారని మరి హిందువులు ముర్దాడ్, జట్కా చేసిన మాంసం ముస్లింలు తింటే తప్పేంటని అడిగే దమ్ము సోనూసూద్ కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. లౌకికవాదం ముసుగులో హిందువులను విమర్శించడం ప్రతి ఒక్కడికి ఫ్యాషన్ గా మారిందని హిందువులను విమర్శిస్తే పబ్లిసిటీ వస్తుందని హిందువులు అనైక్యంగా ఉండడం వల్లనే ప్రతిఒక్కరు హిందువుల మీద హిందూ ధర్మం మీద హిందూ దేవిదేవతల విషం చిమ్ముతున్నారని అన్నారు. ఇటీవలే పార్లమెంట్ సాక్షిగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హిందువులు అంటే ద్వేషం అని హింస అని హిందూ దేవిదేవతల చేతుల్లో త్రిశూలం, ధనుస్సు, శంకు చక్రం లాంటి మారణాయుధాలు ఉన్నాయని కించపరచడం క్రీస్తు శాంతి కాముడు అని అల్లాకు రూపమే లేదని అయినా వారిలో ఎలాంటి ద్వేషం, హింస లేదని పొగడడం చూస్తే లౌకికవాదం ముసుగులో దేశాన్ని మరోసారి ముక్కలు చేయాలని చూస్తున్నారని వారికి ఆది నరేంద్రమోడీ నాయకత్వంలో కలగానే మిగిలిపోనుందని అన్నారు.సోనూసూద్ బేషరతుగా హిందువులకు క్షమాపణలు చెప్పకుంటే అతను నటించిన సినిమాలు ఆడకుండా రోడ్లమీద తిరగనియ్యకుండ చేస్తామని హెచ్చరించారు.మేధావుల రూపంలో కూడా కొంతమంది ఈ దేశానికి శాపంగా మారారని అందులో నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్, కమల్ హాసన్, ప్రకాష్ రాజ్, శశిథరూర్ లాంటి వారు ఉన్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం,ముదుగంటి రాజు .కొక్కెర మల్లేష్ యాదవ్, నీలం రవి,మారుతి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



వనపర్తి నియోజకవర్గం, జులై 24 (తీన్మార్ న్యూస్ ): వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గౌరవ కొత్త కాపు శివసేన రెడ్డి ఎన్నికై వనపర్తి పట్టణానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. వనపర్తి పట్టణంలో మర్రికుంట దగ్గర వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎన్నికై మొదటిసారిగా వనపర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా వారికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. వనపర్తి పట్టణంలో మర్రికుంట నుండి బైక్ ర్యాలీతో బయలుదేరి రాజీవ్ గాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు సమర్పించారు. అక్కడినుండి ఇంద్ర పార్క్ నుండి నేరుగా రాజనగరంలో ఉన్న లక్ష్మీ కృష్ణ గార్డెన్ సన్మాన కార్యక్రమం దగ్గరికి ర్యాలీగా బయలుదేరడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీస్ చైర్మన్ బాధితులు తీసుకొని మొదటిసారిగా వనపర్తికి వచ్చిన సందర్భంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఘనసాగతం పలికినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల దుర్మార్గపు పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టడం జరిగింది. శివసేన రెడ్డి గారు గత పది సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ధర్నాలు రాస్తా రోకలు చేస్తూ జైపాల్ కావడం జరిగింది. నిరుద్యోగుల కోసం కష్టపడ్డ నాయకుడు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎక్కడ తగ్గకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివసేన రెడ్డికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు వారికి ప్రత్యేకంగా వనపర్తి నియోజకవర్గం తరపునుంచి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. శివసేన రెడ్డి గారు వనపర్తి నియోజకవర్గం పెద్దగూడెం గ్రామానికి చెందిన నాయకుడు కావున వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్స్ గాని క్రీడలకు సంబంధించింది అన్ని వనపర్తి నియోజకవర్గానికి ఫస్ట్ ప్రియార్టీ ఇవ్వాలని శివసేన రెడ్డిని కోరడం జరిగింది మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో ఉన్న యువకులకు జాబ్ క్యాలెండర్ కూడా చేయబోతుంది ఎలక్షన్ల ముందర ఇచ్చిన అన్ని గ్యారెంటీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకెళ్తుంది మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల అందరికీ రెండు లక్షల రుణమాఫీ పై సంతకం పెట్టడం జరిగింది. మొదటగా లక్ష రూపాయలు మాఫీ చేయడం జరిగింది. మా ప్రభుత్వం రైతుల దగ్గర అన్ని జిల్లాల వారీగా రైతుల దగ్గర సమాచారం తీసుకుని ఎన్ని ఎకరాలకు రైతుబంధు వేయాలి అని రైతుల దగ్గర అందరి అభిప్రాయం తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం ప్లాట్లకు గుట్టలకు రైతుబంధు ఇవ్వడం జరిగింది మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయం చేసే రైతులకే రైతుబంధు వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మా ప్రభుత్వం రైతుబంధు ఎలక్షన్ల ముందర చెప్పినట్టు ఎకరాకు 15 వేల రూపాయలు కూడా త్వరలోనే అమలు చేయడం జరుగుతుంది. మా ప్రభుత్వం ఆరోగ్య బీమా కానీ ఉచిత బస్సు సౌకర్యం కానీ 2 యూనిట్ల ఉచిత కరెంటు కానీ 500 కే సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ మా ప్రభుత్వం చేయడం జరిగింది అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడు తూ గత టిఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాలు పరిపాలించి యువకులను తప్పుదారి పట్టించడం జరిగింది. యువకుల కు మత్తుకు బానిస చేయడం జరిగింది. యువకులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని రాష్ట్రంలో ఏ ఛాంపియన్ కావాలన్నా మీ వెన్న అంటూ ఉంటాము నేను సామాన్య కార్యకర్తగా వచ్చాను ఈరోజు ఈ స్థాయికి రావడం జరిగింది. ప్రతి కార్యకర్త కష్టం నాకు తెలుసు బాధలు నాకు తెలుసు గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అవన్నీ ఎదుర్కొని పదేళ్లు పడిన కష్టం మీ శ్రమ ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తు పెట్టుకుంటాము కష్టపడిన కార్యకర్తలందరికీ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాము కొంతమంది నవ్వుకుంటూ మాట్లాడి వెన్నుపోటు పొడిచే వాళ్లు ఉన్నారు అలాంటి వాళ్లను సమయాన్ని బట్టి ఎక్కడ తాటతీయాల్లో అక్కడ తీస్తాం కావున కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ గుర్తు పెట్టుకుంటాం వారికి సముచిత స్థానం కల్పిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పీసీసీ డెలిగేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని మండలాల అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా ఎన్ ఎస్ యుఐఐఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హుజురాబాద్ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకున్న కౌశిక్ రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులను ఆదుకోకపోవడం శోచనీయం



హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్థానాన్ని, తనవంతుగా తన శాసనసభ సభ్యుడిగా వచ్చిన జీతాన్ని 31 బాధితులకు తల ఒక్కరికి పదివేల చొప్పున రూ .3 లక్షల 10వేలు అందజేసినట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేయడంతో పాటు తన వంతుగా రేకుల షెడ్డుల కొరకు లక్ష రూపాయలు ఇచ్చానన్నారు. అన్ని ప్రమాదం జరిగిన తర్వాత ఆర్డీవో, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్ సందర్శించి పరిశీలించి పూర్తి నివేదికను ప్రభుత్వానికి నివేదించినప్పటికీ వారం రోజులు దాటిన కనీస నష్టపరిహారం మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించకపోవడం వారిని ఆదుకునేందుకు కనీస ప్రకటన చేయకపోవడం మంత్రి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధితులను పట్టించుకోవడం లేదనీ, అధికారులు వచ్చి విచారణ చేసి వెళ్లిపోయారు. వారికి ఆర్థిక సహాయము చేయకపోవడం బాధాకరమన్నారు. అగ్ని ప్రమాద బాధితులు తెలంగాణ రాష్ట్రంలో లేరా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాధితులు గుర్తుకు రావడం లేదు అన్నారు. పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం జరిగి లక్షలాది రూపాయల ఆస్తి నష్టం జరిగితే కనీసం పరామర్శించకపోవడం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిన్న చూపుకు నిదర్శనం కాదా అని కౌశిక్ ప్రశ్నించారు. అగ్ని ప్రమాద బాధితులను ఆర్థికంగా ఆదుకోకపోతే తక్షణమే బాధితులతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. ఇట్టి విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావిస్తాననీ స్పష్టం చేశారు. బాధితులకు శాశ్వత ప్రతిపాదికన పునరవాసం కల్పించి అన్నివిధాల ఆదుకోవాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల అందోళన

నాగర్ కర్నూల్: కల్వకుర్తి లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ధర్నా ఆందోళనకు దిగారు. పట్టణం లో గత కెసిఆర్ ప్రభుత్వంలో 240 డబుల్ బెడ్ రూమ్ లు,నిర్మించి లక్కీ డీప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు...,

వారందరికీ పట్టాలు కూడా అందజేశారు కానీ ఈ ఇండ్లను అందచేయలేదు... అంతలోనే ప్రభుత్వము మారిపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు గడిచినప్పటికీ డబుల్ బెడ్ రూమ్లు లబ్ధిదారులకు అంద చేయకపోవడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ లను ముట్టడించి డబల్ బెడ్ రూమ్ ల పైకి ఎక్కి నిరసన తెలిపారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మా డబల్ బెడ్రూమ్ లు మాకు హ్యాండోవర్ చేయాలని లేని పక్షంలో మేమే హ్యాండ్ వర్ చేసుకుంటామని లబ్ధిదారులు హెచ్చరించారు, లబ్ధిదారులకు మద్దతుగా సిఐటియు నాయకులు మద్దతుగా నిలిచారు...

# పాఠశాలల సమయాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలి

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్, జులై 24 (తీన్మార్ న్యూస్): పాఠశాలల సమయంలో ఆర్టీసీ బస్సులను నడపాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కోరారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి మన ప్రభుత్వంలో విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫాం లు అందించామని తెలియజేశారు. అయితే వారు పాఠశాలకు వెళ్లేందుకు సరైన సమయానికి బస్సులు వస్తున్న కొంత బస్సుల కొరత ఉందని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తే వారు కూడా దానికి సానుకూలంగా స్పందించి, కొన్ని కొత్త బస్సులను కూడా మంజూరు చేసి, కొత్త రూట్ లలో నడిపించారని తెలిపారు. అందుకు గాను సంబంధిత మంత్రివర్యులకు, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా అక్కడక్కడ కొంత బస్సుల కొరత కూడా ఉంది దాని కూడా త్వరలో పూర్తి చెయ్యాలని కోరారు. ఈ విధంగా చేసినట్లయితే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చదువుకోవడానికి వీలు అవుతుందని అన్నారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల బస్సులను కూడా ఫిట్నెస్ గా ఉన్న బస్సులనే రోడ్డుపై నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నూతన చట్టాలపై మీ వైఖరి ఏంటీ

హైదరాబాద్: దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాల పైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నందున రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వైఖరి తెలపాలని కేటీఆర్ డిమాడ్ చేశారు. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉందని.. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. నూతన చట్టాల పైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడి చేయాలి. ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్ గా ఉన్న తెలంగాణ గడ్డ పైన నిరంకుశ నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యథాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా..? లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలి. ఇప్పటికైనా రేవంత్ సర్కారు వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలి. నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే లేఖ రాయాలి. దీంతోపాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం తరపున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాల" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ.. ఉద్యమాల అడ్డ. పౌరహక్కుల పరిరక్షణ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడే స్వభావం ఉన్న నేల ఇది. ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉక్కు పిడికిళ్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. అలాంటి తెలంగాణ రాష్ట్రంలోనూ ఇటీవల కేంద్రం తెచ్చిన చట్టాలతో అలజడి రేగుతోంది. దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాల పైన అనేక ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు అమలులో వున్న పాత చట్టాల స్థానాల్లో కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలు జులై 1, సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సి.ఆర్.పి.సి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐ.ఎ.ఎ) స్థానంలో భారతీయ న్యాయసంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బి.ఎస్.ఎ) అమలులోకి వచ్చాయి. అయితే వివిధ వర్గాల నుంచి నూతన చట్టాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధలను, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని హక్కుల సంఘాల ప్రజామేధావులు అభిప్రాయపడుతున్నారు..! న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసనలు.. ఉద్యమాలు చేసే ప్రజలకు ప్రతికూలంగా కొత్త చట్టాలు వున్నాయని.. పోలీసులకు ప్రభుత్వానికి మితి మీరిన అధికారాన్ని కట్టబెడుతున్నాయని సామాజిక ఉద్యమకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..! ప్రజా స్వామికవాదులు? న్యాయ నిపుణుల మాత్రమే కాదు.. పలు రాష్ట్రాలు కూడా నూతన చట్టాలను వ్యతిరేకిస్తున్నాయి!. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పలేదు! రేవంత్ రెడ్డి ఈ అంశంలో తన వైఖరిని స్పష్టం చేయాలి..!.

న్యాయ కోవిదులు.. అనుభవజ్ఞులైన క్రిమినల్ లాయర్లు, దర్యాప్తు సంస్థలు, న్యాయమూర్తులు, సాధారణ పౌరులతో విస్తృత స్థాయిలో సంప్రదించి వారి అభిప్రాయాలను సేకరించకుండానే ఈ చట్టాలను తొందరపాటుతో తీసుకొచ్చారు. లోక్‌సభ, రాజ్యసభ నుంచి ఏకంగా 146 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి, ఏలాంటి చర్చ లేకుండా ఆమోదించిన చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఇప్పటికే పలు పిటిషన్లు దాఖలైయ్యాయి. మా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యంపి ఈ చట్టాల అమలు నిలిపి వేయాలని సుప్రీం కోర్టులో కేసు వేశారు. ఈచట్టాలలో ఉన్న పలు నిబంధలను, సెక్షన్లు అత్యంత దారుణంగా ప్రజల హక్కులను, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయి. ఈ చట్టాల ప్రకారం నిందితులకు బెయిలిచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి, పోలీసులకు, ప్రభుత్వానికి విపరీతమైన అధికారాలు సంక్రమిస్తాయి. ఇందులో పౌరుల హక్కులకు హాని కలిగించే కొన్ని ముఖ్యమైన అంశాలను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

– ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం ఈ కొత్త చట్టం ప్రకారం నేరం. ఇది అత్యంత దురదృష్టకరం. ఈ చట్టం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసే పౌరుల ప్రమాదకారిగా మారుతుంది.

– గతంలో ఉన్న 15 రోజుల పోలీసు కస్టడీ ఇప్పుడు 90 రోజులకు పెంచడం జరిగింది. ఈ తొంబై రోజు గడువును ఉపయోగించుకుని ఎన్ని సార్లయిన కస్టడీలోకి తీసుకునే అవకాశం కల్పిస్తుంది. ఈ కస్టడీని ఒకే దఫాలో కానీ పలు దఫాలలో గానీ అమలు పరచవచ్చు. తద్వారా నిందితుడికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినా కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

– క్రిమినల్ కేసులో ఉన్న నిందితుల ఆస్తులను జప్తు చేయడానికి కోర్టు అనుమతి అవసరం ఉండేది. అయితే కొత్త చట్టంలో పోలీసులకు పూర్తి అనుమతి లభించింది.

– వ్యవస్థీకృత నేరాలకు వ్యక్తులను ప్రాసిక్యూట్ చేయడానికి దర్యాప్తు సంస్థలకు ఏకపక్ష మరియు విచక్షణ అధికారాలను కొత్త చట్టం అనుమతిస్తుంది.

– జాతీయ భావాలను ప్రభావితం చేసే నేరాలకు 3 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా. సైబర్ నేరాలు, హ్యాకింగ్, ఆర్థిక నేరాలు, గోప్యత మరియు సాంకేతికత ద్వారా విధ్వంసం వంటి వాటి కోసం రూపొందించిన ప్రత్యేక అధ్యాయంలో అనేక అస్పష్టతలున్నాయి.

– కొత్త చట్టాల అమలుకు ముందు జరిగిన నేరాలను ఐపిసి తదితర పాత చట్టాల ప్రకారం విచారించాల్సి ఉంటుంది. తర్వత నమోదు అయ్యే కేసులను నూతన చట్టాల ప్రకారం విచారణ చేయాల్సి వస్తుంది. ఇది అందరినీ అయోమయంలో నెడుతున్నది.

– 'స్వాతంత్ర్యోద్యమంలో నాటి జాతీయ నాయకులను జైళ్లలో పెట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఉపయోగించిన 'రాజద్రోహ' చట్టం అమలును సుప్రీంకోర్టు 2022లో నిలిపివేసింది. ఈ చట్టంపై సమీక్ష జరుపుతామని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. కానీ, కొత్త చట్టంలో తిరిగి 'రాజ ద్రోహం' చట్టాన్ని 'దేశ ద్రోహం' పేరుతో తీసుకొచ్చింది. ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి ప్రజలకు ఉన్న హక్కును కాలరాసేందుకే ఈ చట్టం ఉపయోగపడుతుందన్న విమర్శలున్నాయి. నూతన చట్టాల పైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని కేటీఆర్ లేఖ రాశారు.

# ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి



## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి,రాంబాబు, (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌పై ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయి

## మండిపడ్డ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూ ఢిల్లీ: నీట్ పేపర్‌ను ఎన్‌టిఎ తీసుకొచ్చిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పార్లమెంట్ సమావేశాలలో నీట్ పేపర్ లీకేజీపై చర్చ సందర్భంగా లోక్ సభలో ధర్మేంద్ర మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీపై సిబిఐ విచారణ జరుగుతోందని, నీట్ పరీక్షలపై వివరాలన్నీ సుప్రీంకోర్టుకు ఇచ్చామని తెలియజేశారు. నీట్‌పై ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని ధర్మేంద్ర మండిపడ్డారు. గత ఏడు సంవత్సరాల నుంచి నీట్ పేపర్ లీకేజ్ అయినట్లు ఎక్కడ సాక్ష్యాలు లేవన్నారు. ఎన్‌టిఎ తీసుకొచ్చిన తరువాత 240 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామన్నారు.నీట్‌పై అర్థవంతమైన చర్చ జరగాలని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పరస్పర ఆరోపణలతో సాధించేది ఏమీ ఉండదని, పరీక్షను మరింత పటిష్టవంతంగా నిర్వహించేలా ప్రయత్నం చేద్దామని స్పీకర్ పిలుపునిచ్చారు.

# మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలను బతికించుకుందాం.

## తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని

## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపు

సిద్దిపేట: జగదేవ్ పూర్ మండలంలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాల, మరియు జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. 2015 నుండి నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు రాక మూతపడడంతో ఈ విద్యా సంవత్సరంలో గ్రామాల్లో ప్రజలను ప్రోత్సాహించి పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులను ఒప్పించినందుకు విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్ లేరని, అలాగే మరుగుదొడ్లు తాగునీటి వసతి కల్పించాలని, పాఠశాల ఆవరణ ప్రహరీ గోడ బాగుంది కాని కుక్కలు లోనికి పోకుండా పెద్ద గేట్ ని ఏర్పాటు చెయ్యాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ని కోరారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్ని పాఠశాలల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కెజిబివి పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు గణితంలో గుణితాలకు సంబంధించిన సబ్జెక్ట్ ని బోధించారు. ఎదైనా సబ్జెక్ట్ నేర్చుకోవాలి అనుకుంటే సబ్జెక్ట్ గుర్చి పూర్తి అవగాహన కలిగి ఉండి షార్ట్ కట్ మెథడ్ లొ సమస్యలు పరిష్కరించేలా ఆలోచించాలని, లాంగ్వేజెస్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ రెగ్యులర్ గా మాట్లాడుతూ ఉంటేనే సబ్జెక్టు వస్తాయని, తెలుగు మన మాతృభాష మనం రోజు ఇంట్లో బయట అందరూ అదే భాషను మాట్లాడటం వల్ల సులభంగా అర్థమవుతుంది మాట్లాడుతాం. అలాగే హిందీ, ఇంగ్లీష్ లలో కూడా పాఠశాల, ఆవరణలో తరచూ మాట్లాడుతూ ఉంటే ఆ సబ్జెక్టులు కూడా సులభంగా అర్థం చేసుకోవడం, చదవడం మాట్లాడగలుగుతామని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారము భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.అక్కారం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పై గణిత సమస్యలు పరిష్కరించినందుకు చప్పట్లు కోట్టి అభినందించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. అలాగే విద్యార్థులు భోజనంలో కూరను కలుపుకొని తినేలా తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏదో మొక్కుబడిగా భోజనం పెడుతున్నం వారు తింటున్నారు అని కాకుండా రుచికరమైనదిగా తయారీ చేసి పిల్లలు తప్పకుండా పూర్తిగా తినేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాలలో పిల్లలకు నల్లా సమస్య ఉందని గమనించి ఇంజనీరింగ్ ఏజెన్సీ బ్యాటరీ ఆఫ్ ట్యాప్ కనెక్షన్ నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పిల్లలకు గుడ్లు, ఆకుకూరలు పప్పులు లాంటి పౌష్టికాహారాన్ని అందించాలని వంట సిబ్బందికి తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ లాంటి అనేక పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయి. పిల్లలు ప్రవేట్ పాఠశాలల కాకుండా గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అలాగే పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్క ఫెసిలిటీ అందించే విధంగా తయారు చేస్తున్నాం. పాఠశాలలో మంచి వాతావరణాన్ని తయారు చేయడానికి వివిధ పాఠశాలలను తరచు పర్యవేక్షణ చేస్తూ ఉంటానన్నారు. జిల్లాలో మూతపడిన పాఠశాలలు, తక్కువ విద్యార్థులు గల పాఠశాలల పై ఎక్కువ శ్రద్ధ తీసుకొని తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మోటివేషన్ మరియు కన్విన్స్ అయ్యేలా చేసే కార్యచరణ రూపొందించడం జరిగిందని దాంట్లో భాగంగానే మండలాల్లో గల పాఠశాలను పర్యటించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీ సంబంధించి ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ సమస్య ఉన్నదని తెలుపగా సర్వేయర్ ని పిలిచి చుట్టూ డిమార్కింగ్ చేసి ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక ఆర్డిఓ ఆర్డిఓ బన్సీలాల్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంపీడీవో యాదగిరి, మరియు విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలైన అక్కా చెల్లెళ్లకు రూ.40వేల ఆర్థిక సహాయం



## –ఆర్థిక సహాయం అందించిన పోతరవేని క్రాంతి ని అభినందించిన పలువురు

మంథని: మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ కి చెందిన నిరుపేదలైన కుంట సమ్మక్క, సందీప అనే అక్కచెల్లెళ్ళు చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి చిన్న గూన ఇంటిలో నివసిస్తున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గాను వారి ఇల్లు పూర్తిగా నేలమట్టం అయ్యి నిరాశ్రులయ్యారు. అదే వీధిలో నివాసం ఉంటున్న మంథని మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి వారి దుస్థితిని చూసి చలించి పోయారు. క్రాంతి తన స్నేహితులకు ఫోను ద్వారా వీరి దుస్థితిని తెలియజేసి మిత్రుల సహాయం తో 40 వేల రూపాయలను సేకరించాడు. సోమవారం నిరుపేదలైన కుంట సమ్మక్క, సందీప అక్కచెల్లెళ్ళకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లితండ్రులు లేని ఈ నిరుపేద ఆడబిడ్డలను ప్రభుత్వం వెంటనే ఆదుకొని వారికి పక్క ఇల్లు ను నిర్మించి ఇవ్వాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును,సంబంధిత అధికారులను బోయిన్ పేట్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తన మిత్రుల ద్వారా 40 వేల రూపాయలు సేకరించి నిరుపేద అక్కా చెల్లెళ్లకు ఆర్థిక సహాయం అందించిన పోతరవేని క్రాంతి ని బోయిని పేట ప్రజలతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

# సిద్దిపేట స్ఫూర్తి నె మరో సారి దేశమంతా

## సిద్దిపేట కు మరో జాతీయ ఖ్యాతి.

## భారతన మెరిసిన సిద్దిపేట స్టీల్ బ్యాంక్..

సిద్దిపేట: పార్లమెంట్ ఎకనామిక్ సర్వే అఫ్ ఇండియా బూక్ లో సిద్దిపేట స్టీల్ బ్యాంక్..ప్రతి యేటా వెలువరించే బుక్ లో దేశం లోని ప్రత్యేక కార్యక్రమాలు. 2023–24 బుక్ లో సిద్దిపేట స్టీల్ బ్యాంక్ గురించి ప్రచురణ.ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు తీసుకున్న అద్భుతమైన. గొప్ప కార్యక్రమం స్టీల్ బ్యాంక్ అని కొనియాడిన ఎకానమిక్ బుక్ అఫ్ ఇండియా.సిద్దిపేట స్టేల్ బ్యాంక్ దేశం మొత్తం అమలు.సిద్దిపేట కీర్తి ని జాతీయ స్థాయి లో నిల్పడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇది సిద్దిపేట ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యం. సిద్దిపేట ప్రజలకు శుభాకాంక్షలు. సిద్దిపేట అన్నింటి లో ఆదర్శం దేశం లో అవార్డు వచ్చిందంటే సిద్దిపేట పేరులేనిది ఉండదు సిద్దిపేట లో ఏ కార్యక్రమం తలపెట్టిన దేశ, రాష్ట్ర స్థాయిలో అమలు కావాల్సిందే. సిద్దిపేట ను చూసి నేర్చుకొని పోయినా దేశాలు రాష్ట్రాలు రాష్ట్రం లోని జిల్లాలు నియోజకవర్గంలు ఎన్నో ఉన్నాయ్..మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చూపిన చొరవ తో నె సాధ్యం అయింది.గతం లో ఒక మారు మూల గ్రామం అయిన ఇబ్రహీంపూర్ లో ఇంకుడు గుంతల కార్యక్రమం చేపడితే దేశ విదేశాల మన్నలని పొందింది అదే స్ఫూర్తి తో ఎన్నో కార్యక్రమాలకు సిద్దిపేట వేదిక అయింది. అందులో భాగంగా సిద్దిపేట లో స్టీల్ బ్యాంక్ అనే కొత్త వినూత్న కార్యక్రమం ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తను మంత్రి హోదా లో ప్రారంభించారు. సిద్దిపేట ప్లాస్టిక్ రహిత సిద్దిపేట గా మారాలి అని ప్రజల్లో గొప్ప చైతన్యం తెచ్చారు. భారతన మెరిసిన సిద్దిపేట స్టీల్ బ్యాంక్

సిద్దిపేట ప్లాస్టిక్ రహిత పట్టణం గా మార్చే లక్ష్యంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తీసుకున్న వినూత్న కార్యక్రమం వార్డ్ వార్డ్ నా స్టీల్ బ్యాంక్. ఈ స్టీల్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యం వార్డ్ లో ప్రజలు ప్లాస్టిక్ గ్లాస్ లు ప్లాస్టిక్ ప్లేట్స్ వాడొద్దు ఇంట్లో ఏ ఫంక్షన్ అయినా ఈ స్టీల్ బ్యాంక్ నుండే తీసుకపోవాలి అప్పుడే ప్రజలు ఆరోగ్యం గా ఉంటారు. ప్లాస్టిక్ రహిత ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట పట్టణం లో 43వార్డ్ లకు 34 వార్డ్ ల్లో పూర్తి కాగా. ఇదే స్ఫూర్తి తో గ్రామీణ ప్రాంతాలకి సాగింది.అందుకె దేశం లోనే ఇంత గొప్ప కార్యక్రమం. ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ఇక్కడి పాలకులు ప్రజలు స్టీల్ బ్యాంక్ కార్యక్రమం తీసుకోవడం అద్భుతం అని కేంద్రం మెచ్చింది. ప్రతి యేటా విలువరించే పార్లమెంట్ ఎకనామిక్ సర్వే అఫ్ ఇండియా బుక్ లో" సిద్దిపేట స్టీల్ బ్యాంక్ " గొప్ప కార్యక్రమం అద్భుతం అని కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా దేశం లో ఉండే ప్రత్యేక కార్యక్రమాలు బుక్ లో ప్రచురణ చేస్తారు. అందులో భాగంగా మన సిద్దిపేట స్టీల్ బ్యాంక్ ను ఆ బుక్ లో ప్రచురణ చేశారు ఈ స్టీల్ బ్యాంక్ స్ఫూర్తి దేశం మొత్తం అమలు పరుస్తాం అని ప్రచురణ లో తెలిపారు. చేసే పనుల్లో సార్థకత వచ్చినపుడు గొప్ప సంతృప్తి..సిద్దిపేట ప్రజలకు అధికారులకు అభినందనలు.. శుభాకాంక్షలు..సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఒక పని మొదలు పెట్టినప్పుడు అవుతుందా కదా అనే ఆలోచన తో మొదలు పెడతాం. సిద్దిపేట ప్రజల అదృష్టం సిద్దిపేట లో ఏ కార్యక్రమం తలపెట్టిన సిద్దిస్తుంది. ఫలిస్తుంది ఫలితం ఇస్తుంది అనే నమ్మకం ఎంతో ఉంది అందుకు ఎన్నో కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్లమెంట్ ఎకానమిక్ సర్వే అఫ్ ఇండియా బుక్ లో సిద్దిపేట స్టీల్ బ్యాంక్ చాలా మంచి కార్యక్రమం అని ప్రచురణ చేయడం. జాతీయ స్థాయి లో మరో రికార్డ్ లో సిద్దిపేట ఉండటం చాలా గర్వంగా ఉందన్నారు. ఒక ప్రజాప్రతినిదిగ ఒక పని చేయడం ఎంత గొప్ప నో. ఆ పనిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఫలితం రావడం అంత గొప్ప సంతృప్తి ఉంటుంది అని హరీష్ రావు అన్నారు. జాతీయ ఖ్యాతిలో సిద్దిపేట మరో సారి నిలవడం సిద్దిపేట ప్రజల భాగస్వామ్యమని ఈ సందర్భంగా సిద్దిపేట ప్రజలకు అధికారులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయి మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం

## – పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ.

## రైల్వే స్టేషన్ బస్టాండ్ లలో పోలీసుల తనిఖీలు

పెద్దపల్లి :పెద్దపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, వినియోగం నియంత్రణ ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ చేతన ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసిపి కృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌తోపాటు స్థానిక బస్టాండ్ లో యువత, ప్రజల ఆరోగ్యం ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల వంటి వాటిని అరికట్టడం, రవాణా, నియంత్రణ లో భాగంగా నార్కోటిక్ ట్రయినింగ్ స్నిఫర్ డాగ్ , స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులను, ప్రయాణికుల బ్యాగ్ లను తనిఖీ చేశారు. గంజాయి, డ్రగ్స్, ప్రభుత్వ నిషేధిత ఉత్పత్తుల రవాణా, నియంత్రణలో భాగంగా జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయాలు, గంజాయి పంటలు సాగు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# మూసిలో జలకళ

నల్గొండ: నల్లగొండ జిల్లా పరిధిలోని "మూసి ప్రాజెక్టు" జలకళను సంతరించుకుంది. హైదరాబాద్ మహానగరం సహా మూసి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మూసి నది పోటెత్తింది. 2,235 క్యూసెక్కుల వరద నీరు ఇన్ఫ్లో రూపంలో వస్తుండగా.. కేవలం 68 క్యూసెక్కులను అవుట్ ఫ్లో రూపంలో వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులకు గాను..ప్రస్తుతం 641.10 అడుగు లుగా ఉంది. అలాగే.. ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 4.46 టీఎం సీలుగా ఉండగా..ప్రజెంట్ 3.47 టీఎంసీలుగా ఉంది. ఎకో ప్రాంతాల్లో ఇదే రకంగాభారీ వర్షాలు కురిస్తే.. రెండు రోజుల్లోనే మూసీ నది నిండుకుండ లాగా దర్శనమివ్వనుంది..

# ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ కోచ్ డేవ్ వాట్‌మోర్ విమర్శలు..




టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కొంతకాలంలో మైదానంలో, వ్యక్తిగత జీవితంలోనూ కొంతకాలంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఇటీవల భార్య నటాషా స్టాంకోవిచ్ నుంచి విడాకులు తీసుకోనున్నట్లు ప్రకటించారు.
టీ20 ప్రపంచకప్ అనంతరం టీ20 క్రికెటర్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కెప్టెన్సీ రేసులో ముందున్నా.. సూర్యకుమార్ యాదవ్‌కు దక్కిన విషయం తెలిసిందే. హార్దిక్ టీ20 ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్ పాత్రను పోషించగా.. అయితే శ్రీలంక పర్యటనలో ఆటగాడిగా కొనసాగనున్నాడు. అయితే, హార్దిక్ పాండ్యాపై దేశవాళీ జట్టు బరోడ్ మాజీ కోచ్ డేవ్ వాట్‌మోర్ విమర్శలు అప్పగించారు.
చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సూర్యకుమార్‌కు కెప్టెన్సీని అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరూ హార్దిక్ ఫిట్‌నెస్ గురించి ఆందోళన చెందుతున్నారు. 2018 నుంచి హార్దిక్ తన దేశవాళీ జట్టు బరోడా తరఫున ఏ మ్యాచ్ ఆడలేదని విమర్శించారు. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఈ దేశీయ టోర్నమెంట్ నుంచి వన్డేల వరకు హార్దిక్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని నిర్ణయించింది. అయితే, హార్దిక్ తన దేశీయ జట్టుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని వాట్మోర్ విమర్శించారు. హార్దిక్ చివరిసారిగా 2018లో ముంబయి-బరోడా మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే.
వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఆడని చాలా మంది ఆటగాళ్లు ఉన్నారని వాట్‌మోర్ ఓ యూట్యూబ్ ఛానెల్‌లో తెలిపారు. బరోడాలో నా గత కొన్ని సంవత్సరాల్లో హార్దిక్ ఎప్పుడూ వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఆడలేదన్నారు. హార్దిక్‌ను బరోడా ఆల్‌రౌండర్‌గా పిలుచుకోవడం నాకు ఎప్పుడూ వింతగా అనిపించే విషమని.. కానీ అతను ఈ జట్టు కోసం ఏళ్ల తరబడి ఎలాంటి మ్యాచ్‌లు ఆడలేదన్నారు. రంజీ ట్రోఫీతో సహా ఇతర దేశవాళీ క్రికెట్ లీగ్‌లలో ఆటగాళ్లు ఆడాలని బీసీసీఐ కోరుతున్నట్లు ఇటీవల నేను చూశానన్నారు. టీ20 వరల్డ్ కప్‌లో హార్దిక్ పాండ్యా ముఖ్యపాత్ర పోషించాడు. ప్రస్తుతం జూలై 27 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచుల సిరీస్‌లో పాల్గొనన్నున్నాడు. ఇప్పటికే జట్టుతో శ్రీలంకకు చేరుకున్నాడు. మంగళవారం శిక్షణా సెషన్‌లోనూ పాల్గొన్నారు.

# హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ! సిద్ధమవుతున్న ఐసీసీ




వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో టీమ్‌ఇండియా ఆడుతుందా? లేదా అనే దానిపై ఇంకా అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9వ తేదీ వరకు జరగనుంది. టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీకి అందించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారతజట్టును లాహెూర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. అయినా, పాకిస్థాన్‌కు వెళ్లేందుకు టీమ్‌ఇండియా సుముఖంగా లేదు. భారత్ ఆడే మ్యాచ్‌లను మాత్రం గతంలో ఆసియా కప్ జరిగినట్లు వేరే దేశంలో నిర్వహించాలని బీసీసీఐ కోరుతున్నట్లు తెలుస్తోంది. టీమ్‌ఇండియా మ్యాచ్‌లను దుబాయ్ లేదా శ్రీలంకల్లో నిర్వహించాలని ఐసీసీని బీసీసీఐ వర్గాలు అడిగినట్లు సమాచారం. దీనిపై ఐసీసీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తేనే టీమ్‌ఇండియా పాకిస్థాన్‌కు వెళ్లనుంది. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్థాన్‌కు పంపాలని బీసీసీఐని ఒప్పించే బాధ్యతను పీసీబీ.. ఐసీసీకి అప్పగించింది.
ఇటీవల కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించినట్లు పీసీబీ వర్గాలు తెలిపాయి. "ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ గురించి చర్చించడం, ఫైనలైజ్ చేయడం అనేది ఇప్పుడు ఐసీసీ పరిధిలో ఉంది. ముసాయిదా షెడ్యూల్‌లో భారత్ ఆడే అన్ని మ్యాచ్‌లను లాహెూర్‌లోనే ఆడేలా రూపొందించారు" అని పీసీబీ అధికారి తెలిపారు. "పన్ను విధివిధానాలు, ఎంపిక చేసిన వేదికలు, భారత్ జట్టుకు ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి క్లియరెన్స్‌కు సంబంధించిన వివరాలను పీసీబీ.. ఐసీసీకి సమర్పించింది" అని మరో అధికారి చెప్పారు. మరోవైపు, టోర్నీని హైబ్రిడ్ విధానంలో వేరే దేశంలో నిర్వహించాల్సి వస్తే ఇబ్బందిలేకుండా ఐసీసీ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. భారత జట్టు మ్యాచ్‌లు వేరే దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడితే అందుకు అవసరమైన నిధులను టోర్నీ బడ్జెట్‌లో కేటాయించింది.

# సిక్సర్లు కొడితే క్రికెటర్లపై నిషేధం.. ఇదెక్కడి వింత రూల్ రా నాయనా..!

మన దేశంలో క్రికెట్‌కు ఉన్న క్రేజ్, ఇతర స్పోర్ట్స్‌కు లేదు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ వీధి చూసినా చిన్నారులు, యువత క్రికెట్ ఆడుతూ కనిపిస్తుంటారు.
సాధారణంగా గల్లీ క్రికెట్‌లో భారీ షాట్స్ ఆడటానికి వీలు ఉండదు. బ్యాట్స్‌మెన్ హిట్టింగ్ చేస్తే బాల్ ఇళ్లలోకి వెళ్లడం, కారు అద్దాలకు తాకడం వంటివి కామన్. అందుకే గల్లీ క్రికెట్‌లో బంతిని గట్టిగా కొడితే ఔట్ అని రూల్ పెడతారు. ఇక సిక్సులు కొట్టే అవకాశమే ఉండదు. అయితే గల్లీ క్రికెట్‌లోనే కాదు, రియల్ క్రికెట్‌లో కూడా ఒక దగ్గర సిక్సులు కొట్టడాన్ని బ్యాన్ చేశారు.
క్రికెట్ అంటేనే బ్యాటర్ల విధ్వంసం ఎక్కువగా గుర్తొస్తుంది. క్రికెటర్లు ఎడాపెడా సిక్స్‌లు, ఫోర్లు కొడితేనే, చూసే వారికి మజా ఉంటుంది. టీ20 ఫార్మాట్ వచ్చాక క్రికెట్ స్వరూపమే మారిపోయింది. బ్యాట్‌మెన్స్ బౌలర్లపై విరుచుకుపడుతున్నారు. నేటి నవతరం ఆటగాళ్లు హిట్టింగ్‌కే ప్రాధాన్యత ఇస్తూ స్కోర్‌బోర్డ్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. బౌండరీలతోనే ఎక్కువ రన్స్ సాధిస్తున్నారు. కానీ ఇంగ్లండ్‌లోని సౌత్‌విక్ అండ్ షోర్‌హామ్ క్రికెట్ క్లబ్, తాజాగా వింత రూల్ ప్రవేశపెట్టింది. వెస్ట్ సస్సెక్స్‌లో ఉన్న ఈ వింటేజ్ క్లబ్, క్రికెటర్లు సిక్స్ కొట్టకుండా బ్యాన్ చేసింది. అయితే ఇందుకు రీజన్స్ ఉన్నాయి.

**కారణం ఏంటి?**

సౌత్‌విక్ అండ్ షోర్‌హామ్ క్లబ్ హెూమ్ గ్రౌండ్ 'ది గ్రీన్'. ఈ మైదానం చుట్టూ ఇళ్లు ఉన్నాయి. ఇక్కడ ఆడే క్రికెటర్లు భారీ షాట్లు బాదుతూ సిక్స్‌లు కొడుతున్నారు. దీంతో గ్రౌండ్ దాటిపోతున్న బాల్స్ తగిలి కార్ల అద్దాలు పగలడం, ఇంటి పైకప్పులు దెబ్బతినడం కామన్ అయిపోయాయి. దీనిపై స్థానికులు క్లబ్ అథారిటీకి ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఇక్కడ ఆడే క్రికెటర్లు సిక్స్ కొట్టకుండా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**మొదటిసారి నో రన్, రెండోసారి అవుట్**

'ది గ్రీన్' గ్రౌండ్‌లో ఒక బ్యాటర్ సిక్సర్ కొడితే, ఎలాంటి స్కోర్ ఇవ్వరు. రెండో సారి కూడా సిక్స్ కొడితే అవుట్‌గా పరిగణిస్తారు. క్లబ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ బ్యాటరైనా సిక్స్‌లు, హిట్టింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారని, కొత్త రూల్ కారణంగా ఆటపై ఆసక్తి తగ్గుతుందని చెబుతున్నారు. క్రికెట్‌లో ఈ కొత్త రూల్‌ను తాను అంగీకరించనని ఆ క్రికెట్ క్లబ్‌కు చెందిన ఒక బ్యాటర్ అవుట్‌లెట్‌తో చెప్పాడు.



**నష్టపరిహారం చెల్లించలేక..**

'ఆటగాళ్లు తరచుగా సిక్స్‌లు కొట్టడం వల్ల ఇప్పటికే స్థానికుల కార్లు, ఇళ్ల పైకప్పులు దెబ్బతిన్నాయి. ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతుండటంతో గ్రౌండ్‌లో ఆడేవారు సిక్స్‌లు కొట్టకుండా బ్యాన్ చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఎందుకంటే ఈ ఘటనల కారణంగా భారీ నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం మాకు లేదు. మాపై కేసులు, కంప్లైంట్లు ఉండకూడదనే ఉద్దేశంతో హిట్టింగ్‌ను బ్యాన్ చేశాం. ఇది మాకు సరైన నిర్ణయంగా అనిపించింది.' అని సౌత్‌విక్ క్లబ్ ప్రతినిధి మార్క్ బ్రోక్సప్ చెప్పినట్లు 'ది టెలిగ్రాఫ్' తన రిపోర్ట్‌లో ప్రస్తావించింది.
ఇది మంచి నిర్ణయం క్లబ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రౌండ్ సమీపంలోని ఒక కాటేజ్‌లో నివసిస్తున్న మేరీ గిల్ అనే 80 ఏళ్ల వృద్ధురాలు స్వాగతించింది. 'సిక్స్ కొట్టడాన్ని నిషేధించడం మంచి నిర్ణయంగా నేను భావిస్తున్నాను. ది గ్రీన్ చాలా చిన్న మైదానం. భారీ షాట్స్ ఆడాలనుకునే యువకులకు ఇది సరైన వేదిక కాదు. అయితే ఆటగాళ్లు ఎక్కువ దూరం బంతిని కొట్టడానికి మొగ్గుచూపుతున్నారు.' అని మేరీ గిల్ టెలిగ్రాఫ్‌తో అన్నారు. అయితే క్రికెట్ ఫ్యాన్స్ మాత్రం ఇది చెత్త రూల్ అంటున్నారు. వలలు ఏర్పాటు చేసినా ఫలితం లేదు సౌత్‌విక్ అండ్ షోర్‌హామ్ క్రికెట్ క్లబ్‌ను 1790లో స్థాపించారు. అప్పటి నుంచి ఈ క్లబ్‌కు 'ది గ్రీన్' హెూమ్ గ్రౌండ్‌గా ఉంది. ఈ మైదానం చాలా చిన్నది. దీని చుట్టూ ఇళ్లు ఉన్నాయి. సమీపంలోని ఇళ్లపై బంతి పడకుండా ఉండటానికి మైదానం చుట్టూ వలలు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్దగా ఫలితం లేకపోవడంతో ఆటగాళ్లు సిక్స్‌లు కొట్టకుండా తాజాగా నిషేధం విధించారు.

# బ్రియాన్ లారా పుస్తకం వివాదాస్పదం.. క్షమాపణలు కోరిన రిచర్డ్స్, హూపర్

జార్జ్‌టౌన్: వెస్టిండీస్ మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా వివాదంలో ఇరుక్కున్నాడు. తాజాగా అతను రాసిన పుస్తకంపై విమర్శలు వచ్చాయి. లారా: ద ఇంగ్లండ్ క్రానికల్స్ అనే పుస్తకాన్ని లారా రాశాడు.
దాంట్లో మాజీ దిగ్గజ క్రికెటర్లు వివియన్ రిచర్డ్స్, కార్ల్ హూపర్ గురించి .. కొన్ని కామెంట్లు చేశాడు. దీంతో ఆ ఇద్దరు దిగ్గజ క్రికెటర్లు లారా నుంచి క్షమాపణలు కోరారు. విండీస్ జట్టులోని క్రికెటర్లను రిచర్డ్స్ భయపెట్టేవాడని, ప్రతి కొన్ని వారాలకు ఒకసారి తనను ఏడిపించేవాడు అని లారా తన పుస్తకంలో రాశాడు. తననే కాకుండా కార్ల్ హూపర్‌ను కూడా రిచర్డ్స్ ఏడిపించేవాడు అని బుక్‌లో పేర్కొన్నాడు. వారానికి ఒకసారైనా హూపర్‌ను ఏడ్చేలా చేసేవాడని లారా తన బుక్‌లో తెలిపాడు.
లారా రాసిన బుక్‌పై ఇప్పుడు ఆ ఇద్దరు మాజీ క్రికెటర్లు కోపంమీదున్నారు. ఇద్దరూ జాయింట్ స్టేట్మెంట్ ఇచ్చారు. బుక్‌లో రాసిన అంశాల గురించి రిచర్డ్స్, హూపర్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు.



తప్పుగా తమ గురించి ఆ బుక్‌లో రాసినట్లు పేర్కొన్నారు. ఆటగాళ్ల మధ్య ఉన్న రిలేషన్‌ను తప్పుపట్టేలా ఆ బుక్ ఉన్నట్లు ఆరోపించారు. బ్రియాన్ లారా తమకు క్షమాపణలు చెప్పాలని ఆ ఇద్దరూ డిమాండ్ చేశారు.

# సుదీర్ఘ కల సాకారమైన వేళ.. ద్రవిడ్ ఏడ్చేశాడు: అశ్విన్

చెన్నై: వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలిచిన తర్వాత అటు ప్లేయర్లతో పాటు కోచింగ్, సహాయక సిబ్బంది తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.
సుదీర్ఘ కల సాకారమైన వేళ ఉబికివస్తున్న కన్నీళ్లను తుడుచుకుంటూ సహచరులతో కలిసి గెలుపు సంబురాల్లో పాల్గొన్నారు. ఇదే సందర్భంలో కోహ్లీ..టీ20 ప్రపంచకప్ ట్రోఫీని రాహుల్ ద్రవిడ్‌కు అందజేశాడు. కప్ అందుకున్న వెంటనే ఒక్కసారిగా గట్టిగా అరుస్తూ ద్రవిడ్ కండ్లకు నీళ్లు తెచ్చుకున్నాడని సీనియర్ స్పిన్నర్ అశ్విన్ చెప్పుకొచ్చాడు.
యూట్యూబ్ చానల్‌తో అశ్విన్ మాట్లాడుతూ 'కోహ్లీ కప్ ఇచ్చిన తర్వాత ద్రవిడ్ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యాడు. అప్పటి వరకు గుంభనంగా ఉన్న ద్రవిడ్ కప్‌ను హత్తుకుని ఏడ్చేశాడు' అని అన్నాడు. 2007 వన్డే ప్రపంచకప్‌లో ద్రవిడ్ కెప్టెన్సీలో భారత్ లీగ్ దశలోనే నిష్క్రమించగా, ప్లేయర్‌గా కాకపోయినా..కోచ్‌గా అతని



ప్రపంచకప్ కలను నిజం చేసుకున్నాడని అశ్విన్ పేర్కొన్నాడు. ద్రవిడ్ హయంలో జట్టును సమతూకంగా మార్చాడని, దాని వెనుక అతని కష్టం ఎంతో దాగుందని అన్నాడు.

# పునర్వైభవం దిశగా.. మరో పతకంపై కన్నేసిన భారత హాకీ జట్టు

## నాకౌట్ స్టేజ్‌కు పక్కా!

## దగ్గజాలకు చివరి అవకాశం

ఒలింపిక్స్‌లో భారత హాకీది మరే దేశానికీ లేని ఘనమైన చరిత్ర. ఒక్కటి కాదు రెండు కాదు వరుసగా ఆరు ఒలింపిక్స్‌లలో స్వర్ణాలతో భారత జైత్రయాత్ర అప్రతిహాతంగా సాగింది.
విశ్వక్రీడల్లో భారత్ మొత్తం పది స్వర్ణాలు గెలిస్తే అందులో హాకీకి వచ్చినవే 8. అదీగాక మనకు తొలి పతకం దక్కిందే ఈ క్రీడలో.. 1928 అమెస్టర్‌డామ్ ఒలింపిక్స్ నుంచి 1956 (మెల్‌బోర్న్) దాకా 'మెన్ ఇన్ బ్లూ'ను ఓడించిన జట్టే లేదు. భారత్‌కు ఒలింపిక్స్‌లో 35 పతకాలు రాగా అందులో హాకీ వాటానే 12 అంటే ఈ క్రీడలో మన ఆధిపత్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. హాకీలో 1980 తర్వాత 41 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2020 టోక్యోలో భారత జట్టు కాంస్యం నెగ్గింది. 'పారిస్'లోనూ అదే ప్రదర్శనను పునరావృతం చేస్తూ పతకం రంగు మార్చి హాకీకి పునర్వైభవం తేవాలని అభిమానులు ఆశిస్తున్న నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత జట్టు ఆ అంచనాలను అందుకోగలదా..?

**స్వర్ణయుగం**

నాలుగేండ్లకోసారి జరిగే ఒలింపిక్స్‌లో 1928 నుంచి 1960 దాకా ఒలింపిక్స్‌లో ఆడిన ఏ ఒక్క మ్యాచ్‌నూ (30-0) మనం ఓడిపోలేదు. దేశ హాకీ చరిత్రలో ఈ కాలాన్ని స్వర్ణయుగంగా పిలుస్తారు. ఇక 1928, 1956 ఒలింపిక్స్‌లో అయితే భారత జట్టు ప్రత్యర్థులను ఒక్క గోల్ కూడా కొట్టనీయకుండా నిలువరించింది. జైపాల్ సింగ్ ముండా, లాల్ షేక్ బొఖారి, ధ్యాన్‌చంద్, కిషన్ లాల్, కేడీ సింగ్, బల్బీర్ సింగ్, చరణ్‌జిత్ సింగ్ సారథ్యంలో మన హాకీ జట్టు పసిడి పతకాల దండయాత్ర సాగించింది. 1960 తర్వాత మన ఆధిపత్యం కాస్త తగ్గినా మళ్లీ 1968 నుంచి 1980 దాకా వరుసగా పతకాల బాట పట్టింది. కానీ ఆ తర్వాత ఈ క్రీడలో మనకు పతకం దక్కడానికి నాలుగు దశాబ్దాలు వేచి చూడాల్సి వచ్చింది.

**పడుతూ లేస్తూ..**

గతేడాది ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచి 'పారిస్' కోటా దక్కించుకున్న భారత జట్టు ప్రయాణం గత ఏడాదిన్నర కాలంగా ఒడిదొడుకుల మధ్యే సాగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో భువనేశ్వర్, రూర్కెలా వేదికగా జరిగిన ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత్.. స్పెయిన్, అర్జెంటీనా, నెదర్లాండ్స్‌ను ఓడించినా ఆస్ట్రేలియా, ఐర్లాండ్ చేతిలో




ఓడింది. ఏప్రిల్‌లో పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లోనూ ఒక్క మ్యాచ్ గెలవలేదు. మే లో ముగిసిన ప్రో లీగ్ లోనూ మన ప్రదర్శన అంతంతమాత్రమే. అయితే జట్టులోకి వచ్చిన కొత్త ఆటగాళ్లతో చేసిన ప్రయోగాలతో ఫలితాలు తమకు అనుకూలంగా రాలేదని, పారిస్‌కు కోర్ టీమ్‌ను తయారుచేయడానికి ఈ ఫలితాలు తమకు ఎంతో ఉపయుక్తమయ్యాయని భారత చీఫ్ కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ అభిప్రాయపడుతున్నాడు. అతడి మార్గనిర్దేశకత్వంలో మన జట్టు ఆటతీరులోనూ మార్పు వచ్చింది. పటిష్టమైన డిఫెన్స్‌తో పాటు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పైకి దూకుడుగా దాడి చేయడంలో మన కుర్రాళు రాటుదేలారు.

**జట్టు సమతూకం**

తమ సుదీర్ఘ కెరీర్‌లో నాలుగో ఒలింపిక్స్ ఆడనున్న గోల్‌కీపర్ పీఆర్ శ్రీజేష్, మన్‌ప్రీత్ సింగ్ వంటి వెటరన్ల అండగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలో సుఖ్‌జీత్ సింగ్, సంజయ్ అభిషేక్, రాజ్‌కుమార్, జర్మన్‌ప్రీత్ వంటి కుర్రాళ్ల కలయికతో జట్టు సమతూకంగా ఉంది. టోక్యోలో కాంస్యం గెలిచిన బృందంలోని 11 మంది ప్రస్తుతం జట్టులో ఉన్నారు. హార్దిక్ సింగ్, వివేక్ సాగర్, మన్‌దీప్ సింగ్ వంటి మిడ్ ఫీల్డర్లు, శ్రీజేష్ వంటి ఆటగాళు భారత్‌కు కీలకం. ఒలింపిక్స్ తర్వాత రిటైర్ అవనున్న శ్రీజేష్‌తో పాటు మరికొందరు సీనియర్లకు ఇదే చివరి అవకాశం.

**నాకౌట్‌కు పక్కా!**

గ్రూప్-బీ లో ఉన్న భారత్ లీగ్ దశలో ఐదు మ్యాచ్‌లు ఆడనుండగా నాకౌట్ స్టేజ్‌కు వెళ్లడం పెద్ద కష్టమేమీ కాదు. తన తొలి మూడు మ్యాచ్‌లను న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్‌తో ఆడాల్సి ఉండగా చివరి రెండు మ్యాచ్‌లలో తన కంటే మెరుగైన ర్యాంకు కలిగిన ఆస్ట్రేలియా, బెల్జియంతో తలపడనుంది. మొదటి మూడు మ్యాచ్‌లలో గెలిస్తే భారత్ నాకౌట్ దశకు చేరుకున్నట్టే.

# కెప్టెన్‌గా అసలంక

**భారత్‌తో టీ20 సిరీస్‌కు శ్రీలంక జట్టు**

పల్లెకెలె: ఇండియాతో ఈ నెల 27 నుంచి జరిగే మూడు టీ20ల సిరీస్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టుకు చరిత్ అసలంక కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆ దేశ క్రికెట్ బోర్డు 16 మందితో కూడిన జట్టును మంగళవారం ప్రకటించింది. టీ20 వరల్డ్ కప్‌లో నిరాశ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో అసలంకకు పగ్గాలు దక్కాయి. 29 ఏండ్ల అసలంకకు ఇది వరకు కెప్టెన్సీ అనుభవం ఉంది. ఈ ఏడాది ఆరంభంలో బంగ్లాదేశ్ టూర్‌లో రెండు టీ20లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. కాగా, ఇండియాతో సిరీస్‌కు శ్రీలంక జట్టులో సెలెక్టర్లు భారీ మార్పులు చేశారు. సీనియర్ ఆల్‌రౌండర్లు ఏంజెలో మాథ్యూస్, ధనంజయ డిసిల్వ, కీపర్ సదీర్ సమరవిక్రమ, పేసర్ దిల్షన్ మదుషంకను పక్కనబెట్టారు. 34 ఏండ్ల దినేశ్ చండిమల్‌ను రెండేండ్ల తర్వాత తిరిగి టీ20 టీమ్‌లోకి తీసుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో మ్యాచ్‌లు ఈ నెల 27, 28, 30వ తేదీల్లో జరగుతాయి. శ్రీలంక జట్టు: చరిత్ అసలంక (కెప్టెన్), పాతుమ్ నిశాంక, కుశాల్ పెరీరా (కీపర్), అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్ (కీపర్), దినేష్ చండిమల్, కమిందు మెండిస్, దాసున్ షనక, వానిందు హసరంగ,దునిత్ వెల్లలగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమసింగే, మతీష

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**